AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

9493408587
AKNR'S Technologies
Software Training with Placement
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
మంగళవారం 8, జూలై 2025
సంపుటి : 15
సంచిక : 245
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్



# మొక్కలతోనే... పచ్చదనం



## వనం పెంచితేనే మనం క్షేమం

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## సీఎం రేవంత్ రెడ్డి

2లో

ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్క నాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.



# తెలంగాణ వేదికగా క్రీడలు

## హస్తినలో సీఎం రేవంత్ రెడ్డి

## కేంద్ర మంత్రి మన్సూఖ్ తో భేటీ

## క్రీడా యూనివర్శిటీ దిశగా అడుగులు

ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.



వివరాలు 2లో



# తెలంగాణ కేసీఆర్ జాగీరా

ఎందుకీ అహంకారం
మీడియాపై దాడి
చేస్తే సహించం
కేంద్ర మంత్రి బండి సంజయ్

వివరాలు 2లో

# పేదల సంక్షేమమే లక్ష్యం

- పదేళ్లలో పేదలను విస్మరించిన కేసీఆర్
- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
- జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి

పేజీ 2లో



# జూబ్లీహిల్స్ తమకు సవాల్ బీజేపీ చీఫ్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమకు సవాల్ లాంటిదని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. అయితే ఇక్కడ గెలుపు లక్ష్యంఆ తమ వ్యూహాలు ఉంటాయని అన్నారు. బలమైన ప్రతిపక్షం ఉంటే ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవదన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై భాజపా ఫోకస్ చేయలేదని చెప్పారు. ఈసారి దృష్టి సారిస్తామని.. 25 రోజుల్లో పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ కూర్పుపై ముఖ్య నేతలతో చర్చిస్తామని చెప్పారు. అందులో అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. భాజపాలో వర్గాలేమీ లేవని.. అందరం పార్టీ లైన్‌లో కలిసికట్టుగా వెళ్తామని వివరించారు. జూబ్లీహిల్స్‌లో బలమైన అభ్యర్థిని రంగంఓలకి దింపుతామని అన్నారు. ఎట్టి పరిస్తితుల్లోనూ గెలుపు లక్ష్యంగాపనిచేస్తామని అన్నారు.



# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు
మంత్రి వాకిటి శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు

వార్త 2లో

# అటకెక్కిన ఆరు గ్యారంటీలు

## అబద్ధాలతో కాలక్షేపం

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

పేజీ 2లో






# ఆసుపత్రుల ఆధునీకరణ

## అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర

తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు- వరంగల్ సూపర్ స్పెషాలిటీ- హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు.

వార్త 2లో

# తెలంగాణ వేదికగా క్రీడలు

### హస్తినలో సీఎం రేవంత్ రెడ్డి

### కేంద్ర మంత్రి మన్సూఖ్ తో భేటీ

### క్రీడా యూనివర్సిటీ దిశగా అడుగులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ



మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ–, ఖేలో ఇండియాపై చర్చించినట్లు– సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు– చేస్తున్నట్లు– కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే 2002–2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు– తెలుస్తోంది. ఈ సమావేశంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు– తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు– సమాచారం.

# తెలంగాణ కేసీఆర్ జాగీరా

### ఎందుకీ అహంకారం

### మీడియాపై దాడి చేస్తే సహించం

### కేంద్ర మంత్రి బండి సంజయ్

**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని..అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ–ఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ– న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

# పేదల సంక్షేమమే లక్ష్యం

### పదేళ్లలో పేదలను విస్మరించిన కేసీఆర్

### సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత

### జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్బంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కీంలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ది చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

# మొక్కలతోనే... పచ్చదనం

### వనం పెంచితేనే మనం క్షేమం

### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**







ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు– ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు–ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

### గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు

### మంత్రి వాకిటి శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు– చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు–కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు– చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం పల్గొన్నారు.

# ఆసుపత్రుల ఆధునీకరణ

### అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు– వరంగల్ సూపర్ స్పెషాలిటీ–హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు–కొని కొత్త –టె–క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు– అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు–గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ–జీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు. ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా –టె–స్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు– బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల –టె–స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటు–లో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ– స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటు–లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు– కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ పక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు– చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# అటకెక్కిన ఆరు గ్యారంటీలు

### అబద్ధాలతో కాలక్షేపం

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు–గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు–న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ–ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని





అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ–ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు– తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ–ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు– ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు..

# సర్టిఫికేట్లు పంపిణీ

### కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికేట్లు అందించిన మాజీ ఎమ్మెల్యే,మేయర్, డా, టీ,రాజేశ్వర్ రావు,





**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి లో మహిళా సమైక్య కేంద్రంలో ఏఎంఆర్ ఫౌండేషన్ ద్వారా కుట్టు శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్యే మేయర్ డా, టీ, రాజేశ్వరరావు, ఈ సందర్భంగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరూ ఆర్థికంగా బలపడాలని ఇంకా అవసరమైన శిక్షణలు నేర్చుకొని కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండాలని నేటి పరిస్థితులు భార్యాభర్తలు పనిచేసుకుంటేనే ఇల్లు గడిచేందుకు గౌరవప్రదంగా బ్రతికేందుకు అవకాశం ఉన్నదని అందుకోసం ఏదో ఒక రంగం స్వయం కృషిగా ఎదిగేందుకు మార్గం ఎంచుకొని ముందుకు సాగాలని అన్నారు.మాజీ ఎమ్మెల్యే,వన్నాల శ్రీరాములు, గజ్జల శ్రీరాములు, జడ్పిటిసి వైస్ చైర్మన్,గ్రామస్తులు మధుకర్ అన్నం కుమార్ దాడి రాజు దాడి రమేష్ విలేజ్ కార్యదర్శి పంచాయతీ కార్యదర్శి సహజ, కుమారస్వామి,సంస్థ ప్రతినిధులు డాక్టర్ పరికి సుధాకర్ మహమ్మద్ పాషా,భవాని సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ కు స్వాగతం పలికిన కలక్టర్,సీపీ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవం లో పాల్గొనేందుకు వరంగల్ నగరానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను ఎన్ ఐ టి లో వ ర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్వాగతం పలికారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసింగ్ పనితీరును గవర్నర్ సీపీని అడిగి తెలుకున్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సేవలు అభినందనీయం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మద్దినేని ప్రసాదరావు కమల ఆర్థిక సహకారంతో మ్యాక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ నందు రెండవ సంవత్సరం చదువుతున్న వేగినాటి దీపికకు రెండవ సంవత్సరం కాలేజీ కు కట్టవలసిన 35 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా దీపికకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదని గొప్ప లక్ష్యంతో సేవలందిస్తున్న హెల్పింగ్ హాండ్స్ సంస్థను ప్రత్యేకంగా అభినందించారు.దీపికను కష్టపడి చదివి ఉన్నత స్థాయికి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేసిన మద్దినేని ప్రసాదరావు కమలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ కోఆర్డినేటర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, సభ్యులు సిరిపురపు రమణారావు కొంగర పురుషోత్తంరావు ఏపూరి నాగేశ్వరరావు మద్దినేని కమల తదితరులు పాల్గొన్నారు.అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు జిల్లా కలెక్టర్ కి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డు మరమ్మత్తులు చేసిన కార్పొరేటర్ చామకూరి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ అల్లిపురం క్రాస్ మెయిన్ రోడ్డు పై గుంతలు పడి వాహనాలకు ఇబ్బంది గా ఉండటం గమనించి దగ్గర ఉండి గుంతలకు మరమ్మత్తులు చేయించారు.ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు పాషా భాస్కర్ నర్సిరెడ్డి బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

**వరంగల్, అక్షిత బ్యూరో:**



డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో 2025 –2026 విద్య సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయని వరంగల్ దేశాయిపేట, లోని సి.కె.యం. ప్రభుత్వ కళాశాల అభ్యాసకుల సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ ఎస్. అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ డా. ఎ.దర్మారెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఇంటర్, లేదా ఓపెన్ ఇంటర్, లేదా రెండు సంవత్సరాల ఐ. టి. ఐ. లేదా డిప్లొమా పూర్తి చేసి, ఆసక్తి కలిగిన వారు ఆగష్టు 13వ తేదీ లోపు %ఎతీఖశిబశీఅశ్రీఱఅవ.ఱఅ% లో రిజిస్ట్రేషన్ చేసుకొని సంబంధిత సర్టిఫికెట్స్ తో సహాయ కేంద్రానికి వచ్చి వెరిఫికేషన్ చేసుకొని వారికి నిర్ధారించిన ఫీజు ఆన్ లైన్ లో చెల్లించి అడ్మిషన్ పొందగలరని వారు తెలియజేశారు. పూర్తి వివరాలకు సహాయ కేంద్రం లో సంప్రదించ గలరని తెలియజేశారు లేదా విశ్వ విద్యాలయ వెబ్ సైట్ లో వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

## ఇబ్రహీంపట్నంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

### ఘనంగా మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు

### కేక్ కట్ చేసిన మందకృష్ణ మాదిగ అభిమానులు, ఎమ్మార్పీఎస్, ఎం వి ఎఫ్, ఎం ఎస్ ఎఫ్ , ఎం ఈ ఎఫ్ నాయకులు





**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం నాడు ఇబ్రహీంపట్నం ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం అంగరంగ వైభోగంగా నిర్వహించడం జరిగింది. మాదిగ విద్యార్థుల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు జుట్టు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొండ్రు ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 31 సంవత్సరాల ప్రస్థానంలో మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి,సమాజం మెప్పు పొంది, అన్ని రాజకీయ పార్టీలను కూడగట్టి, కుల సంఘాలను కూడగట్టి, విప్లవ సంఘాలను, అదేవిధంగా భారత దేశ ప్రధానమంత్రిని ఒప్పించి, మెప్పించి భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని ఒప్పించి, ఎస్సీ వర్గీకరణ న్యాయమైన, సున్నితమైన అంశం కాబట్టి ఖచ్చితంగా మాదిగ, మాదిగ ఉప కులాలకు వర్గీకరణ చేయాల్సిందేనని మందా కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ సాధన అమరుల త్యాగమని, ఈ వర్గీకరణ వాళ్ళకు అంకితం చేస్తూ, భవిష్యత్తులో మంద కృష్ణ మాదిగ నిర్వహించే కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంవీఎఫ్ రాష్ట్ర నాయకులు చాగంటి అయోధ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బాబు మాదిగ,చెరుకూరి సురేష్, ఎంఈఎఫ్ మంద మహేష్, కొండ్రు మహేష్, కందికంటి జగన్, సుష్మ, నీలిమ, రాధిక, ఎమ్మార్పీఎస్ నాయకులు,ఎంఎస్ఎఫ్ నాయకులు,ఎం వి ఎఫ్ నాయకులు, మందకృష్ణ మాదిగ అభిమానులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్.. స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి.

### ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8700 కోట్లు స్కాలర్ షిప్స్




ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని సోమవారం నాడు సాగర్ రహదారిపై ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు . ప్రణయ్, శంకర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న



ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ,విద్యార్థుల జీవితాలతో చెలగాటం ప్రభుత్వాలుఆడుతున్నాయి అని అన్నారు. విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో తమ పై చదువుల కోసం సర్టిఫికేట్స్ కోసం కళాశాల యాజమాన్యాల దగ్గరికి వెళితే ఫీజులు కడితే తప్ప సర్టిఫికెట్స్ ఇవ్వలేము అంటున్న పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన విద్యార్థులకు ఇవ్వాల్సిన 8700 కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటికీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం సిగ్గుచెట్టు అన్నారు. ఒక పక్క కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం విడుదల చేయకపోతే క్లాసులు నడపాకుండా తరగతుల బహిష్కరిస్తున్న దుస్థితి నెలకొన్నది. దీని ద్వారా విద్యార్థులు తమ క్లాసులు నష్టపోతున్నారు. ఇంత జరుగుతున్న విద్యా వ్యవస్థ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అన్నారు. ఒక పక్క తల్లి దండ్రులు ఫీజులు కట్టలేక ప్రభుత్వం స్కాలర్ షిప్స్ విడుదల చేయక విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపివేస్తు, పార్ట్ టైమ్ జాబులు చేసుకుంటున్నారు అని తెలిపారు. జిల్లాలో విద్యార్థులకు దాదాపు 750 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయి. రేవంత్ రెడ్డి విద్యా రంగానికి పెద్ద పీట వేస్తా అన్నారు కానీ ఆచరణలో మాత్రం శూన్యం అన్నారు.నేటికి విద్యా రంగానికి విద్యాశాఖ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్య పట్ల తమ చిత్త శుద్ధి ఉన్నదో అర్థం అవుతుంది అన్నారు. మాటలే తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వ ఎప్పటికైనా స్పందించి వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పోరాటాలకు పూనుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, శ్రీకాంత్ ,జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వంశీ, తరంగ్ నాయకులు విప్లవ్, లక్ష్మణ్, చరణ్ , అజయ్, వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## భారాస నాయకులు అరెస్టు

### అప్రజాస్వామిక అరెస్టులను ఖండిస్తున్నాం మాజి ఎమ్మెల్యేలు,నరేందర్, వినయ్ భాస్కర్.





**వరంగల్, అక్షిత బ్యూరో:**

ములుగు నియోజకవర్గం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు రాలేదని అడిగినందుకు.. కాంగ్రెస్ బెదిరింపులు ఎదుర్కోలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న రమేష్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నరేందర్ ను నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఆత్మకూర్ వద్ద అరెస్టు చేసిన పోలీసులు.హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వినయ్ భాస్కర్ ములుగులో నిరసన కార్యక్రమానికి వెళుతున్న క్రమంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించిన ఆత్మకూరు పోలీసులు కార్యక్రమంలో పాలడుగుల శివకుమార్ బారాస కార్యకర్తలు పాల్గొన్నారు.

## వల్లబోజు క్రాంతి కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్టులు, టైలు పంపిణీ

### ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి హీరియా నాయక్

**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వి.కె.కె( వలబోజు క్రాంతి కుమార్ )ఫౌండేషన్ ఖానాపూర్ వారి ఆధ్వర్యంలో సోమవారం నాడు ఇబ్రహీంపట్నం మండలం ఎంపీపీ ఎస్ ఏన్గల్ గూడ విద్యార్థులకు ఐడి కార్డ్ ,బెల్టు, టైలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి హీరియా నాయక్ ,మండల నోడల్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ వీకేకే ఫౌండేషన్ ద్వారా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు సభ్యులను అభినందించడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకుమల్ల కిరణ్ కుమార్,సలువాల నరసింహ, ఫౌండేషన్ సభ్యులు సాయికుమార్ , ప్రవీణ్ కుమార్, ప్రదీప్, వంశీ,సిఆర్పిలు అశోక్, శేషు, అంగన్వాడీ టీచర్ శోభ , గ్రామస్తులు నరసింహ వెంకటేష్ , పెంటమ్మ,తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# దేశ సంపద లూటీ

## సంపాదకీయం...

**బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు.**

అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాల్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరవిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ధ కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి. అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్దతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అసవరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.





# దేవాలయాలతో పాటు... విద్యాలయాలకు... చేయూత నివ్వండి ...!

### ఉన్నత పాఠశాలకు భారీ విరాళం అందించిన... పూర్వ విద్యార్థి (దాత) హరిచరణ్ రాజు...!!

### జనగామ జిల్లా డీఈవో భోజన్న ...!!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో... దేవాలయాలతో పాటు విద్యాలయం కూడా బలోపేతం చేయాలనే లక్ష్యంతో... చదువుకున్న బడిపట్ల మమకారంతో... విరాళాలు ఇవ్వడం హర్షనీయమని... జనగామ జిల్లా డీఈవో భోజన్న స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ప్రధానో ఉపాధ్యాయులు అధ్యక్షతన సమావేశం జరగగా... పూర్వ విద్యార్థి హరిచరణ్ రాజు, తన తండ్రి రాఘవ రాజు జ్ఞాపకార్థం రూ. 2 - 50 లక్షలతో సోమవారం సమావేశం వేదిక స్టేజిని డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో గల దాతలు గుడులకు ఇచ్చిన విరాళాలు బడులకు ఇవ్వడం లేదన్నారు. బడులకు చదువుకున్న చదువు నేర్పిన బడిపట్ల పూర్వ విద్యార్థులు ఆర్థికంగా విరాళాలు అందించాలన్నారు. ఈ పాఠశాలకు పూర్వ విద్యార్థి హరిచరణ్ రాజు గతంలో వాటర్ ట్యాంకుకు 40 వేలు, సైన్సు ల్యాబ్ కు 50 వేలు, స్టేజి నిర్మాణానికి 2-00 లక్షలు విరాళంగా అందించడం హర్షనీయమన్నారు. ఇలాగే ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు దాతలుగా జ్ఞానప్రదాతులుగా పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. పాఠశాల ఎంఈఓ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహాయం అంటే, సమాజంలోని వ్యక్తులు, సంస్థలు లేదా పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు ఆర్థిక సహాయం లేదా ఇతర వనరులను అందించడం. దీని ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, విద్యా సామగ్రిని సమకూర్చడం, ఇతర అవసరాలను తీర్చడం వంటివి చేయవచ్చు అన్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ... దాతల విరాళాలుఆర్థిక సహాయంగా తమకు వీలైనంత మొత్తంలో డబ్బును పాఠశాలకు విరాళంగా ఇవ్వవచ్చని, దాతల సహకారంతో వచ్చిన డబ్బులను పాఠశాల తరగతి గదులను, ఆధునీకరించడానికి, విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలు కొనడానికి ఉపయోగించవచ్చని,వస్తుసహాయంగా



దాతలు పుస్తకాలు, నోట్‌బుక్‌లు, పెన్నులు, పెన్సిల్‌లు, ఇతర విద్యా సామగ్రిని పాఠశాలకు విరాళంగా ఇవ్వవచ్చన్నారు. అలాగే, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, ఇతర వస్తువులను కూడా అందించవచ్చన్నారు. దీంతోపాటుగాసేవా సహాయంగాదాతలు తమ నైపుణ్యాలను ఉపయోగించి పాఠశాలలకు సహాయం చేయవచ్చు. ఉదాహరణకు, ఉపాధ్యాయులుగా పాఠాలు చెప్పడం, పాఠశాల భవనాలకు మరమ్మతులు చేయడం, మొక్కలు నాటడం వంటివి చేయవచ్చు.జ్ఞాన సహాయంగాదాతలు తమ అనుభవం, నైపుణ్యాల ఆధారంగా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయవచ్చు, వృత్తి విద్యలో సహాయం చేయవచ్చు.ప్రచార సహాయంగాదాతలు పాఠశాల గురించి అవగాహన కల్పించడానికి, మరిన్ని విరాళాలు సేకరించడానికి మీడియా లేదా ఇతర మార్గాల ద్వారా ప్రచారం చేయవచ్చు,ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహాయం ఎంతో అవసరం. ఈ సహాయం ద్వారా పాఠశాలల విద్యార్థులు మెరుగైన వాతావరణంలో చదువుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, దాత హరిచరణ్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు పృథ్వీరాజ్ , మల్లారెడ్డి , నరసింహారెడ్డి , నిర్మల , జీవనకుమారి , పద్మజ , విజయలక్ష్మి , పూర్వ విద్యార్థులు యాదగిరి, మురళి పలువురు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి

### కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం

### కాంగ్రెస్ పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పడానికి సిద్దంగ ఉన్నారు.

### బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ అక్షిత ప్రతినిధి**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, పార్టీ నుండి కార్యకర్తలకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని కోదాడ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ భరోసానిచ్చారు. సోమవారం కోదాడ పట్టణంలోని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇసుక, గంజాయి, లిక్కర్ మాఫియాలకు కేంద్రంగా కోదాడ నియోజకవర్గంను మార్చిన ఘనత ఉత్తం కుమార్ దంపతులదని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆయన ఆకాంక్షించారు.భారత దేశ చరిత్రలో అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతోందని, వాళ్లు ఎన్నికల్లొ ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మరో సారి మోసం చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది అని ఆయన తెలిపారు.రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నారు. ఇప్పటి వరకు కోదాడ నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో పూర్తిగా రుణమాఫీ జరుగలేదు.. కేవలం 48 % మందికి రుణమాఫీ చేసి రుణమాఫీ పూర్తి అయిందని కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తుంది..అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.కానీ ఇవాళ డిల్లీకి పోయి రుణమాఫీ చేసినం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు.కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు రైతుబంధు పడుతుండే.. ఇప్పుడు ఓట్లప్పుడు పడుతున్నాయి.కేసీఆర్ జమ చేసిన రూ. 7600 కోట్లను పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లప్పుడు వేసిండు.



వానాకాలం పంటకు రైతుబంధు ఇవ్వలేదు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 15 వేలు రైతుభరోసా ఇవ్వాలి. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. వానాకాలం రైతుబందును ఎగ్గొట్టింది కాంగ్రెస్ పార్టీ.. కాంగ్రెస్ పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పడానికి సిద్దంగ ఉన్నారని అన్నారు.ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లు, సోషల్ మీడియా సిద్దం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని ఆయన సూచించారు. కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుండే చెప్పాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలను తీసుకొని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కోదాడ లో మెజారిటీ సీట్లు గెలిచేవిధంగా ప్రణాళికలు సిద్దం చేయాలని ఆయన పార్టీ నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు ఎస్కే నహీం మండల పార్టీ అధ్యక్షులు రమేష్, నర్సిరెడ్డి, జానకి రామాచారి, భూపాల్ రెడ్డి, నాయకులు సురేష్ నాయుడు, మద్ది మధుసూదన్ రెడ్డి, ఇమ్రాన్ ఖాన్, కర్ల సుందర్ బాబు, కౌన్సిలర్లు లలిత, రామారావు, వెంకట్, చంద్రశేఖర్ నియోజకవర్గ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# వింబుల్డన్ గ్యాలరీలో ఫెదరర్.. ప్రత్యర్థి మ్యాచ్‌కోసం విచ్చేశాడిలా..!

**అక్షిత ప్రతినిధి :**

పురుషుల టెన్నిస్‌లో రోజర్ ఫెదరర్ ఒక బ్రాండ్. అతడి పేరే కాదు ఆట కూడా అద్భుతమే. సుదీర్ఘ కెరీర్లో ఎనిమిది పర్యాయాలు వింబుల్డన్ టైటిల్ గెలుపొందిన ఫెదరర్ మరోసారి తనకు ఎంతో ఇష్టమైన గ్యాలరీ తళుక్కుమన్నాడు. నీలం రంగు సూట్ ధరించి సతీమణి మిర్కా సమేతంగా సోమవారం సెంటర్ కోర్టులో ప్రత్యక్షమయ్యాడీ దిగ్గజ ప్లేయర్. ఇంతకూ ఫెదరర్ మ్యాచ్ చూసేందుకు వచ్చాడంటే అది చాలా ముఖ్యమైనదే అయి ఉండాలి అనుకుంటున్నారా? అవును.. మీరు ఊహించింది నిజమే. ఒకప్పుడు తన ప్రత్యర్థి అయిన నొవాక్ జకోవిచ్ మ్యాచ్‌ను కళ్లారా చూసేందుకు విచ్చేశాడు. ఆల్ ఇంగ్లండ్ క్లబ్ నిర్వహించే వింబుల్డన్ టోర్నీని వీక్షించేందుకు మాజీ విజేతలు వస్తుంటారు. వాళ్లకు ఊదా రంగులోని ఒక బ్యాడ్జ్‌తో పాటు రాయల్ బాక్స్‌లో ప్రత్యేకమైన సీటునుక కేటాయిస్తారు. సో.. సోమవారం సెంటర్ కోర్టులో తనకు కేటాయించిన సీట్లోకి వెళ్తుండగా ఫెదరర్‌కు అభిమానులు, నిర్వాహకులు చప్పట్లతో ఘన స్వాగతం పలికారు. నాలుగో రౌండ్‌కు చేరుకున్న జకో సాయంత్రం ఆస్ట్రేలియాయు వకెరటం అలెక్స్ డి మినౌర్( తో తలపడనున్నాడు. ఫెదరర్ దంపతులతో పాటు ఇంగ్లండ్ మాజీ పేసర్ జేమ్స్ అండర్సన్, జో రూట్ సైతం సెంటర్ కోర్టులో సందడి చేశారు.

# విధులు నిల్ నిధులు ఫుల్

**గౌరవించే ఉద్యోగమే నలుగురు విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ఆరు సంవత్సరాలుగా ఎక్కడా విధిలు నిర్వహించని బడి పంతుళ్లు**

**నిబద్ధతతో ఉద్యోగం చేయరు అయినా ఒకటో తారీఖున జీతా బత్యాలు అందుతాయి**

**పాఠాలు చెప్పని పంతులు ఆరేళ్లుగా జీతం పొందుతున్న సల్మాన్ రాజు**

**ఏ మండలంలో పని చేసిన పర్వాలేదు దినసరి రికార్డ్స్ సరి చేసి జీతాలు అందిస్తున్న దేవరకొండ ఎంఈవో**

**దేవరకొండ విద్యాశాలో అంతుచిక్కని అవినీతికి అండగా నిలబడుతున్న నల్గొండ జిల్లా యంత్రంగం**

**కలెక్టరమ్మ మీరైనా కనికరించాలంటున్న విద్యార్థులు తల్లిదండ్రులు**

**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా విద్యాశాఖలో ఉన్నత అధికారుల అవినీతి బాగోతం అంతులేనిది అంతు పట్టనిది అనే రీతిలో వారి ఇష్టానుసారంగా ఉద్యోగాలు చేస్తూ.ప్రజాధనాన్ని ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో అప్పనంగా తీసుకుని కనీస ఉద్యోగరీత్యా విధులు నిర్వహించని సల్మాన్ రాజ్,మరి కొంతమంది బడిపంతుళ్ళకు కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్న సంబంధిత అధికారులు.దేవరకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ బడులలో ఎక్కడ విధులు నిర్వహిస్తారో తెలియదు కానీ దేవరకొండ మండలం ఎంఈఓ మాతృ నాయక్ వీరికి నెల ఒకటో తారీకు రాగానే జీతాలు అందిస్తున్న వైనం.సమాజంలో అత్యంత గౌరవనీయమైన ఉపాధ్యాయ వృత్తికి కళంకం తెచ్చే సంఘటన ఇది.కనీసం ఒక్క విద్యార్థికి కూడా పాఠాలు చెప్పకుండా,గత ఆరు సంవత్సరాలుగా విధులకు హాజరుకాకుండానే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు ప్రతినెలా జీతభత్యాలు అందుకుంటున్న వైనం వెలుగులోకి వచ్చింది.ఈ ఉదంతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.దేవరకొండ మండలంలోని ఒక మూతపడిన ఎంబిఏ పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుడిని చాకలిసరిపల్లి పాఠశాలకు డిప్యూట్ చేశారు.ఆ పాఠశాలలో కేవలం 10 మంది విద్యార్థులు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు.ఈ డిప్యూటెడ్ టీచర్ 10 నెలలుగా గైర్హాజరుగా ఉన్నారని,విచారణ జరిపి జిల్లా విద్యాశాఖాధికారికి నివేదించినప్పటికీ ఎటువంటి చర్య తీసుకోలేదని తెలుస్తోంది.గతంలో షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించి తమ పనిని మెరుగుపరచడంలో విఫలమయ్యారని ఆరోపణలు ఎదుర్కొంటున్న గైర్హాజరు ఉపాధ్యాయుడు,జెడ్పిహెచ్ఎస్ విటి నగర్ మాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు,చింతపల్లి ఎంఈవో పై సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని లేఖలో డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతం దేవరకొండ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలలో విధులను ఎలా నిర్వహిస్తారు



అర్థం కాని దుస్థితి ఏర్పడింది.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సదరు పంతులు గత ఆరు సంవత్సరాలుగా విధులకు హాజరుకావడం లేరు. ఆయన దీర్ఘకాలిక సెలవు (లాంగ్ లీవ్) తీసుకోకుండా,ఎలాంటి అధికారిక సమాచారం లేకుండానే పాఠశాలకు రావడం మానేసినట్లు తెలుస్తోంది.సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు సెలవు తీసుకోవాలంటే తగిన అనుమతులు పొందాలి లేదా అధికారులకు సమాచారం ఇవ్వాలి.ఈ పంతులు విషయంలో అలాంటి నిబంధనలేవీ పాటించినట్లు కనిపించడం లేదు.ఆయన విధుల పట్ల ఎలాంటి నిబద్ధత లేకుండా వ్యవహరిస్తున్నా, ప్రతినెలా ఒకటో తారీఖున ఆయన ఖాతాలోకి జీతభత్యాలు సక్రమంగా జమ అవుతున్నాయని తెలుస్తోంది.ఈ విషయంపై పాఠశాల యాజమాన్యం కానీ, విద్యాశాఖ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో, ఇలాంటి నిర్లక్ష్యం ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.ప్రభుత్వ నిధులతో జీతం పొందుతూ,కనీస బాధ్యత లేకుండా ఆరు సంవత్సరాలుగా విధులకు గైర్హాజరవుతున్న ఈ ఉపాధ్యాయుడిపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు,విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.ఈ సంఘటన విద్యావ్యవస్థలోని లోపాలను, పర్యవేక్షణ కొరతను స్పష్టంగా తెలియజేస్తోంది.ఈ బడిపంతుళ్లు విధులు నిర్వహించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాటిని కోరుతున్నారు.



# ఒక్కరోజే రూ.735 కోట్ల లాభం

## భారతీయ మార్కెట్లలో జేన్ స్ట్రీట్ అక్రమాలు అన్నీఇన్నీ కావు

**న్యూఢిల్లీ/ముంబై, అక్షిత ప్రతినిధి :**

భారతీయ మార్కెట్లలో అమెరికాకు చెందిన ప్రొప్రైటరీ ట్రేడింగ్ సంస్థ జేన్ స్ట్రీట్ గ్రూప్ పాల్పడిన అక్రమాలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఇప్పటికే క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. జేన్ స్ట్రీట్‌పై నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఎస్క్రో ఖాతాలో అక్రమంగా ఆర్జించిన రూ.4,843 కోట్ల లాభాలను డిపాజిట్ చేయాలని కూడా ఆ కంపెనీని సెబీ ఆదేశించిన సంగతీ విదితమే. అయితే ఓ సంస్థకు ఈ స్థాయిలో జరిమానా పడటం సెబీ చరిత్రలోనే ఇది తొలిసారి. ఇక సెబీ బయటపెడుతున్న వివరాల్లో జేన్ స్ట్రీట్ ఎలా వేల కోట్ల రూపాయలను ఆర్జించిందో తెలియవస్తుంటే.. మన వ్యవస్థలో సరిదిద్దాల్సిన లోపాలు ఎన్నున్నాయో అర్థమవుతున్నదిప్పుడు. గత ఏడాది జనవరిలో ఓ రోజైతే ఏకంగా రూ.735 కోట్ల లాభాన్ని జేన్ స్ట్రీట్ జేబులో వేసుకున్నది మరి.

### ఇదీ సంగతి..

2024 జనవరి 17న జేన్ స్ట్రీట్.. బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్, దాని కంపోనెంట్స్‌లో మునుపెన్నడూ లేనివిధంగా ఓ సరికొత్త 'ఇంట్రా-డే ఇండెక్స్ మ్యానిపులేషన్' స్కీంను తెచ్చి ఇండెక్స్ ఆప్షన్స్ నుంచి పెద్ద ఎత్తున లాభాలను గడించిందని సెబీ దర్యాప్తులో తేలింది. నాడు బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ 46,573.95 వద్ద ముగిసింది. మునుపటి రోజు (జనవరి 16) ముగింపు (48,125.10)తో పోల్చితే నష్టాలను చవిచూసింది. అయితే ఇందుకు కారణం అంతా 16న మార్కెట్ ట్రేడింగ్ ముగిసిన తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రకటించిన ఆర్థిక ఫలితాలు నిరాశపర్చడమే అనుకున్నారు. కానీ దీని వెనుక జేన్ స్ట్రీట్ అనుసరించిన రెండు దశల వ్యూహాలున్నాయని, అందువల్లే 17న కొద్ది గంటల ట్రేడింగ్‌లోనే అది రూ.734.93 కోట్ల నికర లాభాలను పొందినట్టు సెబీ గుర్తించింది. నాడు ఉదయాన్నే క్యాష్/ఫ్యూచర్స్ మార్కెట్లలో బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్‌లోని రూ.4,370 కోట్ల విలువైన స్టాక్స్‌ను జేన్ స్ట్రీట్ కొన్నది. ఈ పరిణామం సూచీలో కృత్రిమ పెరుగుదలకు దారితీసింది. దీంతో అప్పటిదాకా నష్టాల్లో కదలాడుతున్న మార్కెట్.. రికవరీ అవుతున్నదన్న తప్పుడు సంకేతాలు మదుపరులలోకి వెళ్లాయి.ఇదే సమయంలో చౌకగా కొనుగోలు ఆప్షన్స్‌ను, ఖరీదైనవిగా అమ్మకపు ఆప్షన్లను పెట్టడం ద్వారా బడా బ్యాంకుల షేర్లుండే నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ ఆప్షన్స్‌లో రూ.32,114.96 కోట్ల బేరిష్ పొజీషన్లను జేన్ స్ట్రీట్ ప్రభావవంతంగా నిర్మించగలిగింది. అయితే ఆ తర్వాత కాసేపటికే తమవద్ద ఉన్న దాదాపు అన్ని స్టాక్స్‌ను జేన్ స్ట్రీట్ అమ్మేసింది. దీంతో పెద్ద ఎత్తున జరిగిన అమ్మకాలు.. కంపోనెంట్ స్టాక్స్, ఇండెక్స్‌లో ధరల పతనానికి దారితీసింది. సూచీ పడిపోయింది. ఈ సమయంలో జేన్ స్ట్రీట్ గ్రూప్ సైతం ఇంట్రా-డే క్యాష్/ఫ్యూచర్స్ మార్కెట్ ట్రేడింగ్‌లో నష్టాలను అందుకున్నది. అయినప్పటికీ ఇండెక్స్ ఆప్షన్స్ నుంచి వచ్చిన లాభాలు ఈ నష్టాల కంటే చాలాచాలా ఎక్కువని సెబీ చెప్తున్నది. ఇలా 2023 జనవరి నుంచి 2025 మే వరకు దేశంలోని వివిధ మార్కెట్ సెగ్మెంట్లలో మొత్తం రూ.36,671 కోట్ల నికర లాభాలను జేన్ స్ట్రీట్ అందుకోవడం గమనార్హం.

### ఐఐటీ విద్యార్థికి రూ.4.3 కోట్ల జీతం

భారతీయ డెరివేటివ్స్ మార్కెట్‌లో అధునాతన అల్గారిథమిక్ ట్రేడింగ్ ద్వారా పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడిన జేన్ స్ట్రీట్ సంస్థ.. ఓ ఐఐటీ మద్రాస్ విద్యార్థికి ఏకంగా రూ.4.3 కోట్ల వార్షిక వేతనాన్ని ఆఫర్ చేయడం ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన ఐఐటీ మద్రాస్ ప్లేస్‌మెంట్ సీజన్‌లోనే ఇది అత్యధికం కావడం గమనార్హం. అయితే మ్యాథమెటిక్స్, ప్రోగ్రామింగ్, రియల్-టైం డెసిషన్-మేకింగ్‌లో అడ్వాన్స్‌డ్ నైపుణ్యాలున్నవారికి ఆ కంపెనీ ఎందుకింత పెద్దపీట వేస్తున్నదనడానికి కూడా ఈ ఆఫర్ అద్దం పడుతున్నదిప్పుడు. ఎంఐటీ, హార్వర్డ్, కేంబ్రిడ్జ్, ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్, ప్రిన్స్‌టన్ వంటి అంతర్జాతీయ ప్రముఖ యూనివర్సిటీల నుంచి ఎక్కువగా జేన్ స్ట్రీట్ నియామకాలు చేపడుతున్నది. భారత్‌లోనైతే ఐఐటీల నుంచి ఉద్యోగులను తీసుకుంటున్నది. ఇక సాధారణంగా జేన్ స్ట్రీట్ ఇంటర్వ్యూ ప్రక్రియ క్వాంటిటేటివ్ సమస్యల పరిష్కారం, కోడింగ్ సవాళ్లు, చురుకుదనం తదితర అంశాలపై ఆధారపడి ఉంటుంది.

### సెబీకి సహకరిస్తాం: జేన్ స్ట్రీట్

తాజా పరిణామాలపై జేన్ స్ట్రీట్ స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా తాము అనేక దేశాల్లో ట్రేడింగ్ కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నామని, అక్కడి రెగ్యులేటర్ల నిబంధనల్ని పాటిస్తున్నామని జేన్ స్ట్రీట్ రాయిటర్స్‌కు ఓ ఈ-మెయిల్ ద్వారా బదులిచ్చింది. ఈ సమస్య పరిష్కారానికి సెబీతో ప్రయత్నిస్తున్నామని కూడా చెప్పుకొచ్చింది. అయితే ఈ వ్యవహారంపై సెబీ దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నది. ఈ క్రమంలోనే భారతీయ సెక్యూరిటీస్ మార్కెట్లలో ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా ఎలాంటి క్రయవిక్రయాలకు దిగరాదంటూ జేన్ స్ట్రీట్‌పై నిషేధం విధించింది. 2000వ సంవత్సరంలో ఏర్పాటైన జేన్ స్ట్రీట్.. ప్రస్తుతం ప్రపంచంలోని అతిపెద్ద ప్రొప్రైటరీ ట్రేడింగ్ సంస్థల్లో ఒకటిగా ఉన్నది. ఈక్విటీలు, ఈటీఎఫ్‌లు, బాండ్లు, ఆప్షన్స్, క్రిప్టో ఇలా అనేక ఆస్తుల్లో ఏటా 17 ట్రిలియన్ డాలర్లకుపైగా ట్రేడింగ్‌ను చేస్తున్నది.మార్కెట్‌లో అవకతవకల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. ఇప్పటికే అటు సెబీ, ఇటు ఎక్స్ఛేంజీల స్థాయిలో నిఘాను పెంచుతూపోతు న్నాం. అన్ని సెగ్మెంట్లలోనూ పారదర్శక లావాదేవీల దిశగా అడుగులు వేస్తున్నాం.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# సింగరేణి పనితీరుపై సీఎండీ బలరాం హర్షం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్)గాను బొగ్గు ఉత్పత్తిలో 99 శాతం, రవాణాలో 103 శాతం లక్ష్యాలను సింగరేణి సాధించడంపై ఆ సంస్థ సీఎండీ బలరాం హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏప్రిల్ నుంచి జూన్ వరకు బొగ్గు రవాణా లక్ష్యాన్ని 160 లక్షల టన్నులుగా పెట్టుకున్నామని, 103 శాతంతో 166 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని బలరాం తెలిపారు. అలాగే ఉత్పత్తి లక్ష్యం 160 టన్నులకుగాను 159.9 లక్షల టన్నులు సాధించినట్టు వెల్లడించారు. శనివారం సంస్థ పరిధిలోని అన్ని ఏరియాల్లోగల డైరెక్టర్లు, జీఎంలతో సీఎండీ బలరాం త్రైమాసిక ప్రగతిపై ఇక్కడ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా ఓపెన్ కాస్ట్‌ల్లో ఉత్పత్తి కుంటుపడకుండా చూడాలని సూచించారు. రాబోయే త్రైమాస కాల్లోనూ లక్ష్యాలను సాధించాలన్న ఆయన.. రక్షణతోకూడిన ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

# మియాపూర్ నూతన ఎస్. హెచ్.వో ను కలసిన తెలుగు దేశం పార్టీ నాయకులు...



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మియాపూర్ సి. ఐ గా బాధ్యతలు తీసుకున్న పి.శివప్రసాద్ ను మియాపూర్ డివిజన్ టిడిపి జనరల్ సెక్రటరీ ఎం. ఆర్.కె చౌదరి , అబ్బూరి పరమేశ్వర రావు, తులసి,శేఖర్ నాయుడు, చేబ్రోలు నాని లు సోమవారం రోజున సి. ఐ పి.శివ ప్రసాద్ ని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పూల బొకే ను అందించడం జరిగింది, అలానే శాంతి భద్రతలు సంరక్షణ చేస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చిన సమస్యలను పరిష్కారం కోసం ప్రజల పట్ల స్నేహపూర్వక సంబంధాలు కలిగి ,ఎల్లపుడూ బాధితులకు న్యాయ పరమైన సేవలు అందించాలని కోరుకుంటున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# టాటా లైఫ్ ఇన్సూరెన్స్ లో ఎం డి ఆర్ టి అవార్డు తీసుకున్న గ్యార మల్లేష్..





ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:

టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఉప్పల్ లోని ఎస్ వి ఎం గ్రాండ్ హోటల్ లో కందికంటి విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , టాటా లైఫ్ ఇన్సూరెన్స్ సౌత్ హెడ్ యాడాల భరణి, దిల్సుఖ్నగర్ బ్రాంచ్ అధికారుల మధ్యలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా టాటా లైఫ్ ఇన్సూరెన్స్ లో చేరిన మూడు నెలల్లోనే ఎం డి ఆర్ టి అనే అవార్డును అందుకున్న గ్యార మల్లేష్.అవార్డును అందుకున్న గ్యార మల్లేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో ఎవరికి ఎప్పుడూ ఏమవుతుందో తెలియని పరిస్థితి. మనం ప్రతిరోజు పేపర్ లల్లో న్యూస్ లల్లో చూస్తూనే ఉన్నాం. చిన్న వయస్సు వాళ్ళు కూడా హార్ట్ ఎటాక్ లాంటి ప్రమాదాలు జరిగి ఇంటిని పోషించే వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం రోడ్డుపై పడాల్సిన పరిస్థితి కాబట్టి మనం 12 సంవత్సరాలు మనం గనక పాలసీ తీసుకుంటే దాదాపు 30 కోట్ల నుంచి 100 కోట్ల వరకు మనం బ్రతికున్నప్పుడే తీసుకోవచ్చు. ఒకవేళ అకస్మాత్తుగా మరణించిన లేదా యాక్సిడెంట్ అయ్యి బెడ్ కే పరిమితమైన మొదటగా 90 లక్షలు టాటా కంపెనీ నుంచి ఇచ్చి మళ్లీ తర్వాత 85 సంవత్సరాలు లోపు ఎప్పుడు చనిపోయినా మళ్లీ కోటి రూపాయలు వస్తాయి కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ టాటా లైఫ్ ఇన్సూరెన్స్ నీ తీసుకుని మనం మరణిస్తేనే కాదు మనం బ్రతికున్నప్పుడు కూడా కొన్ని కోట్ల రూపాయలు తీసుకునే విధంగా, మనం లేనప్పుడు మన కుటుంబాలు రోడ్డు మీద పడకుండా ఉండాలంటే టాటా లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో టాటా లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ లు, లీడర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మొహర్రం ఉత్సవాలు



వనపర్తి,అక్షిత ప్రతినిధి:

వనపర్తిలో మొహర్రం పర్వదినం సందర్భంగా గట్టుమీనయ్య (ఇమామ్ హుస్సేన్) కి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి పీర్లను నిమజ్జనానికి తీసుకెళ్లారు. భక్తులు, యువత, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ యువజన అధ్యక్షుడు సూర్యవంశం గిరి, మాజీ మార్కెట్ డైరెక్టర్ యుగంధర్ రెడ్డి, వజ్రాల రమేష్ పాల్గొన్నారు. భక్తులు, యువకులు పెద్దఎత్తున పాల్గొని ఈ ఉత్సవాలను సఫలమైనవిగా తీర్చిదిద్దారు.

## రాయపోల్ ఎస్సైగా మానస బాధ్యతలు స్వీకరణ

దుబ్బాక అక్షిత ప్రతినిధి:

రాయపోల్ ఎస్సైగా మానస సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో రాయపోల్ ఎస్సైగా విధులు నిర్వహించిన రఘుపతి బదిలీపై గజ్వేల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. తోట పోలీస్ స్టేషన్లో ట్రైన్ ఎస్సైగా విధులు నిర్వహించిన మానస రాయపూర్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి పద్ధతుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు .




# భూ కబ్జాలు కరెంట్ మీటర్ల సమస్యలపై ధర్నా

–జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ

ఖమ్మం/అక్షిత బ్యూరో :



ఖమ్మం నగరంలో గల రమణ గుట్టలో భూ కబ్జాలు రామచంద్రయ్య నగర్ ప్రాంతంలో కరెంట్ మీటర్ల సమస్యలపై సోమవారం ధర్నా చౌక్ లో బహుజన జేఏసీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాధితులు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.అంతకుముందు ధర్నా చౌక్ లో రజబు ఆలీ నగర్ రమణ గుట్ట బాధితులు ఆడేపు తిరుపమ్మ పల్లెబోయిన లక్ష్మీకాంత కొండపల్లి సర్వయ్య లు మాట్లాడుతూ 2004 లో సర్వే నసర్వే నెంబర్ 64 లో ప్రభుత్వ భూమిని గుర్తించిన రెవెన్యూ అధికారులు ఆనాటి ఖమ్మం ఎంపీ రేణుక చౌదరి చేతుల మీదుగా తమకు పట్టాలు జారీ చేశారని తెలిపారు. పట్టాలు జారీ చేయక ముందు నుండి అక్కడ గుడిసెలు వేసుకొని జీవించే వారమని పేర్కొన్నారు. నేడు ఇది ప్రభుత్వ భూమి కాదని ప్రవేటు భూమి అని కొంత మంది దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. ఇంటి నిర్మాణాలకు గాను తాము పిల్లర్లు వేసుకుని రేకుల షెడ్డులను ఏర్పాటు చేసుకొని బ్రతుకుతుండగా ప్రైవేట్ పెక్తులు ఇ ది తమ భూమి అని మా రేకుల షెడ్లు ఫిల్లర్లను కూల్చివేసి తమ ప్లాట్లను ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి నష్టపరిహారం చెల్లించటంతో పాటు రీస్ సర్వే నిర్వహించి తమ ప్లాట్లను తమకు అప్పగించాలని ఈ విషయంలో మాపై నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని డిమాండ్ చేశారు. గత 25 సంవత్సరాల కాలం నుండి రామచంద్రయ్య నగర్ హనుమాన్ నగర్ ప్రాంతాలలో పక్కా ఇళ్లను నిర్మించుకున నివసిస్తున తమకు ప్రభుత్వం కరెంటు సౌకర్యాన్ని కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం ఇక్కడ 400 మంది పేదలు నివసిస్తుంటే కేవలం 60 మందికి మాత్రమే పట్టాలు జారీ చేసి మిగతా వాళ్ళకి ఇవ్వలేదని పేర్కొన్నారు. నివాసముంటున్న అందరికీ పట్టాలు జారీ చేయాలని కరెంట్ మీటర్లు ఇంటి నెంబర్లు తాగునీటి సౌకర్యం తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని బాధితులు రామచంద్రయ్య నగర్ హనుమాన్ నగర్ బాధితులు జ్యోతి శైలజ గోవిందమ్మ లక్ష్మి సుజాత నాగేంద్రమ్మ లు డిమాండ్ చేశారు.బహుజన జేఏసీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు దారా సంజీవరావు జి అఖిల్ బానోతు బద్రు నాయక్ భూక్య ఉపేంద్ర బాయి లు మాట్లాడుతూ పేదల సమస్యలను జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కోర్టులో కమిషన్లలో ఈ కేసులు పెండింగ్లో ఉండగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి నివేదికను రూపొందించాలని సూచించారు.జిల్లాలోని ముగ్గురు మంత్రులకు రాష్ట్ర స్తాయి ఉన్నతాధికారులకు ఈ భూకబ్జాలు ప్లాట్ల ఆక్రమణ కరెంట్ మీటర్లు అర్హులందరికీ పట్టాల విషయం గురించి నివేదించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో రవీంద్ర నాయక్ త్రివేణి వీరన్న నాయక్ హనుమంతు బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వభూమి కాపాడండి మాజీ కౌన్సిలర్..

దుండిగల్ గండి మైసమ్మ మండల తాసిల్దార్ కు ఫిర్యాది పత్రం అందజేత..

మేడ్చల్, అక్షిత బ్యూరో :





దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధి దుండిగల్ తండా టూ 27 వార్డులో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వభూమి నీ కొందరు పట్టపగలు నిర్మాణలు చేపడుతున్నారని దుండిగల్ గండి మైసమ్మ మండల తహసీల్దార్ కు సయ్యద్ అబ్దుల్ మతిన్ కు పిర్యాదు చేసారు 5 సంవత్సరాల క్రితం 1000గజలు తాండ ప్రజల అవసరం కోసం మల్టి పర్పస్ కమ్యూనిటీ ఫంక్షన్స్ హాల్ నిర్మానము కోసం దరఖాస్తు పెట్టుకుంటే ఇప్పటి వరకు కేటాయించలేదు ఖబ్జా దారులు పట్టా పగలు ఖబ్జా చేసుకొని నిర్మాణం చేస్తుంటే చలనం లేదని వెంటనే ఖబ్జా దారులపై చర్యలు తీసుకోవాలని సరిహద్దులు తెలేవరకు అక్కడ ఎలాంటి నిర్మాణలు చెపట్టాకూడదని వివరించారు 684 సర్వే నెంబర్ లోని 425.24ఎకరాలు గుర్తించి సరిహద్దులు ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# బెంగుళూరులో డా. పీటర్ నాయక్ కి ఘన సన్మానం

ఖమ్మం /అక్షిత బ్యూరో :



కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఒక మీటింగ్లో వాక్య సందేశం అందించడానికి వెళుతున్నారని తెలుసుకున్న హోప్ ఇన్ ఇన్ క్రైస్ట్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్. డా. పీటర్ నాయక్ లకావత్ ను బెంగుళూరులో స్థానికంగా సేవచేస్తున్న ఐజి.ఎఫ్ వ్యవస్థాపకులు దైవ సేవకులు రెవ పి నాగరాజు దైవసేవకులు మృత్యుంజయ ఘనంగా సన్మానించారు.అనంతరం ఆధ్యాత్మికంగా పలు విషయాలపై వారు చర్చించారని తెలిసి ప్రభువును ఘనపరుస్తున్నాను.అంతే కాక బెంగుళూరు పట్టణంలో అద్భుతమైన పరిచర్య చేస్తున్న దైవసేవకులు రెవ. పి. నాగరాజు పాస్టర్. బి. ఓ. బాబు ని పీటర్ నాయకుడు అభినందించారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ, జూలై 7 అక్షిత ప్రతినిధి :

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతు సమాఖ్య (ఎఐకెఎఫ్)తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎఐకెఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేసి డిప్యూటీ తహశీల్దార్ రజినీకాంత్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ మన రాష్ట్రంలో వర్షాకాల వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతులు విత్తనాలు నాటుతున్న విషయము మీకు తెలిసింది అన్నారు అందుకు అనుగుణంగా రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు పరికరాలు రుణాలు సరైన రీతిలో అందుబాటులో లేవన్నారు ఈ కారణంగా రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై ఆధారపడిన రైతులను కొంతమంది మధ్య దళారీలు వ్యాపారులు రైతుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు ప్రభుత్వం గత ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు అన్నారు రైతుకు ప్రకటించిన సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక పూర్తిస్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదు అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా ఈ కింది సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతుల) మిర్యాలగూడ మండల కమిటీ తరఫున కోరుచున్నామని అన్నారు కౌలు రైతులను గుర్తించి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలి. కవులు రైతులకు పంట రుణాలు మరియు రైతు భరోసా రైతు బీమా అండ నష్టం కలవడం వర్తింప చేయాలి పంట సమగ్ర వ్యవసాయ ప్రణాలిక ప్రకటించాలన్నారు. ఫైనాన్స్ ప్రకారం పంట రుణం ఇవ్వాలి మాఫీ కానీ రైతులందరికీ పంట రుణాలు మాఫీ చేయాలి రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ రికార్డుల వెంటనే నమోదు చేయాలన్నారు. బహుళ జాతి కంపెనీల పురుగు మందుల ధరలు తగ్గించాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉంచాలన్నారు.




ప్రతి గ్రామానికి ఒక వ్యవసాయ అధికారులు నియమించాలని పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రైతు బీమా వెంటనే ఇవ్వాలని, 50 సంవత్సరాలు పైబడిన రైతులకు ప్రతినెల రూ.5,000లు పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎఐఎఫ్డిడబ్ల్యు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, ఎఐఎఫ్డిఎస్ జిల్లా అధ్యక్షులు కాశీ, ఎఐఎఫ్డిడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు జ్యోతి ఎఐఎఫ్డివై జిల్లా కార్యదర్శి కిరణ్, మౌనిక, గుర్వయ్య, మచ్చ సైదులు, ఇమ్మానుయేల్, శ్రీను పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు



శాలిగౌరారం, జూలై 7 అక్షిత ప్రతినిధి :

అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరీ చేస్తుందని శాలిగౌరారం సింగల్ విండో ఛైర్మెన్ తాల్లూరి మురళీ అన్నారు.శాలిగౌరారం మండలం మాధారం (కలాన్) గ్రామంలో మొదటి విడుతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలోసింగల్ ఛైర్మెన్ చైర్మన్ తాళ్లూరి మురళి, డైరెక్టర్,బీసీ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల రవి ,మాజీ ఎంపీటీసీ నోముల జనార్ధన్ , గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి పరుశరాములు పాల్గొని మాట్లాడారు.ఇండ్లు మంజూరు అయిన వారు వెంటనే నిర్మించుకోవాలని కోరారు. హౌసింగ్ ఏఈ శ్యామ్, గ్రామ కార్యదర్శి బండారు శివ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు పేరుతో ప్రజల జీవితాలు ఆగం చేయొద్దు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్

చేర్యాల, అక్షిత ప్రతినిధి:

రోడ్డు వెడల్పు పేరుతో ప్రజల జీవితాలలో ఆగం చేయొద్దని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ అన్నారు. అదనపు డ్రైనేజీ నిర్మాణం పేరుతో రోడ్డు వేయడానికి మార్కింగ్ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజారులో జాతీయ రహదారిని నిర్బంధించి ఆందోళన చేపట్టారు. చేర్యాల ఎస్ ఐ వేముల నవీన్ సంఘటన స్థలానికి చేరుకొని పై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. న్యాయం జరిగేంత వరకు వెళ్లేది లేదని రోడ్డుపై బైఠాయించడంతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్, యజమానుల సంఘం నాయకుడు అయిత సంపత్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారి కళ్యాణ్ చక్రవర్తికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత సంవత్సరం క్రితం సూర్యాపేట నుండి దుద్దెడ క్రాసింగ్ వరకు నిర్మించిన జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రోడ్డు మధ్యలో నుండి ఇరువైపులా 45 ఫీట్ల చొప్పున మార్కింగ్ చేసి రోడ్డు నిర్మాణంతో పాటు డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టారని, నాడు ఎంతో విలువైన షాపులు, ఇండ్లు, పార్కింగ్ స్థలం సైతం సర్వస్వం కోల్పోయినా ఎలాంటి పరిహారం తీసుకోకుండా ఆర్అండ్ బి, మున్సిపల్ అధికారులకు ఇంటి యజమానులుగా అన్ని విధాల సహకరించామని అన్నారు. సంవత్సరం క్రితమే డ్రైనేజీ, మిషన్ భగీరథ పైపు లైన్, టెలిఫోన్ వైరింగ్ తో పాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. వెంటనే అదనపు డ్రైనేజీ కాలువ నిర్మాణం, విస్తరణ పనులను ఆపివేసి ఇంటి యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చేర్యాల పట్టణ ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంటి యజమానుల సంఘం నాయకులు శేరి బాలనారాయణ, కందుకూరి కృష్ణమూర్తి, తాళ్లపల్లి రమేష్, వీరబత్తిని రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస్, ఉప్పల చంద్రమౌళి, పెద్ది అంజయ్య, శేరి ప్రసాద్, సామల మహేందర్, తేరాల శంకర్, షాదుల్లా, మురళి గౌడ్, వీరికి సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతిరెడ్డి, యువజన సంఘం మండల నాయకుడు అరుట్ల లింగం, తదితరులు మద్దతు ప్రకటించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
www.aakshitha.com




# టాలీవుడ్‌లో నిధి అగర్వాల్ హవా మాములుగా లేదుగా..

ఒకప్పుడు ఇండస్ట్రీని షేక్ చేసిన భామలు ఇప్పుడు ఫేడ్ ఔట్ అయ్యారు. శ్రీలీలనే కాస్త నెట్టుకుంటూ వస్తుంది. ఫ్లాపులు వస్తున్నా కూడా వరుస అవకాశాలు దక్కించుకోవడం విశేషం. అయితే ఇప్పుడు టాలీవుడ్ టాప్ హీరోలు అందరు కూడా ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్‌పైన ఎక్కువగా ఫోకస్ చేస్తున్నారు. ఈ బ్యూటీ ఇప్పటికే పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు చిత్రంతో పాటు ప్రభాస్ రాజా సాబ్ చిత్రంలో నటిస్తుంది. ఈ రెండింట్లో ఒక్క సినిమా హిట్ అయిన నిధి కెరీర్ గ్రాఫ్ మరింత పెరగడం ఖాయంగా చెబుతున్నారు. ఇదిలా ఉంటే నిధి ఖాతాలో మరో టాలీవుడ్ ప్రాజెక్ట్ చేరినట్టు తెలుస్తుంది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ ఓ సినిమాను చేయబోతున్నవిషయం తెలిసిందే. వీరి కాంబినేషన్ లో రానున్న సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనైతే రాలేదు కానీ ప్రీ ప్రొడక్షన్ పనులు అయితే శరవేగంగా సాగుతున్నాయి. ఈ సినిమాకు వెంకట రమణ కేరాఫ్ ఆనంద నిలయం అనే టైటిల్ ను అనుకుంటున్నారని కూడా వార్తలు వినిపిస్తున్నాయి.ఈ సినిమాలో ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఒక హీరోయిన్ గా ఫిక్స్ అయినట్టు సమాచారం. మరో హీరోయిన్‌గా త్రిష ఉంటుందని టాక్ నడుస్తుంది. త్వరలో సినిమాను మొదలుపెట్టి 2026 సమ్మర్ కు రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్‌గా తెలుస్తుంది. వెంకీ కెరీర్లో 77వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రేక్షకులని అలరించే విధంగా ఉంటుందని అంటున్నారు.





# గుడిలో భర్తతో కలిసి ప్రత్యేక పూజలు..

## విడాకుల రూమర్స్‌కి నయన్ చెక్

పస్తుతం టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ప్రముఖ సెలబ్రెటీలు విడాకుల వార్తలతో హాట్ టాపిక్ అవుతున్నారు. ఎప్పుడు ఎవరు ఎలాంటి షాకింగ్ నిర్ణయం తీసుకుంటారోనని అభిమానుల్లో, సినీ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. లేడీ సూపర్‌స్టార్ నయనతార ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్టు పెద్ద దుమారాన్ని రేపింది. "ఓ తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకున్నప్పుడు.. ఆ పెళ్లి ఓ పెద్ద తప్పిదంగా మారుతుంది. భర్త చేసే తప్పులకు భార్య ఎందుకు బాధ్యత వహించాలి? మగవాళ్లు సహజంగానే పరిణితి చెంది ఉండరు. నన్ను ఒంటరిగా వదిలేయండి, నేను చాలా అనుభవించాను%ొ%" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. నయనతార ఆ పోస్టును క్షణాల్లోనే తొలగించినా, స్క్రీన్‌షాట్‌లు మాత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.



# ఒక్కటవుతారని అనుకున్నాం..

సల్మాన్ ఖాన్-ఐశ్వర్య రాయ్ ప్రేమాయణం మళ్లీ వార్తల్లో నిలిచింది. ఈ మిలీనియం ప్రారంభంలో.. బీటౌన్‌లో అత్యంత చర్చనీయాంశమైన ప్రేమకథ వీరిది. తాజాగా, వారి సహనటి స్మితా జయకర్.. ఒకప్పటి ఈ బాలీవుడ్ క్రేజీ లవ్ బర్డ్స్ లవ్ స్టోరీని మీడియాతో పంచుకున్నది. సల్మాన్-ఐశ్వర్య కలిసి నటించిన 'హమ్ దిల్ దే చుకే సనమ్' షూటింగ్ సమయంలోనే వారి మధ్య ప్రేమ వికసించిందని చెప్పుకొచ్చింది. ఇటీవల ఓ జాతీయ మీడియాతో స్మిత మాట్లాడుతూ.. 'హమ్ దిల్ దే చుకే సనమ్' షూటింగ్ సంగతులు, సల్మాన్-ఐశ్వర్య ప్రేమ ముచ్చట్లనూ పంచుకున్నది.సల్మాన్-ఐశ్వర్య ప్రేమ వ్యవహారం గురించి మాట్లాడుతూ.. "వారు అప్పుడే ప్రేమలో పడ్డారు. ఎప్పుడు ఎదురుపడినా.. ఇద్దరి కళ్లూ మెరిసిపోయేవి. వారి ముఖాల్లోనూ అంతులేని ప్రేమ కనిపించేది. అది ఆ సినిమాకూ ఎంతో ఉపయోగపడింది" అంటూ నాటి సంగతులను గుర్తు చేసుకున్నది. నిజానికి వారిద్దరూ ఒక్కటవుతారని అందరూ అనుకున్నారట. కానీ, వారి బంధం అల్లకల్లోలంగా మారిందనీ, ఇద్దరూ విడిపోవాల్సి వచ్చిందనీ ఆవేదన వ్యక్తంచేసింది. ఇక సల్మాన్ గురించి చెబుతూ.. అతను ఎంతో మంచివాడనీ, సెట్‌లో ఎప్పుడూ చలాకీగా ఉండేవాడనీ చెప్పుకొచ్చింది. సల్మాన్ కోపంగా ఉండటం తానెప్పుడూ చూడలేదని చెప్పింది. ఐశ్వర్య అందాన్నీ తెగ పొగిడేస్తూ.. మేకప్ లేకపోయినా ఆమె చాలా అందంగా కనిపిస్తుందని కొనియాడింది. అందరితోనూ వినయంగా మెలిగేదని అంటున్నది. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో 1999లో వచ్చిన రొమాంటిక్ డ్రామా చిత్రం.. హమ్ దిల్ దే చుకే సనమ్. సల్మాన్ ఖాన్, ఐశ్వర్య రాయ్, అజయ్ దేవ్‌గన్ నటించిన ఈ చిత్రం.. బాక్సాఫీస్ దగ్గర భారీ విజయం సాధించింది. సల్మాన్-ఐశ్వర్య మధ్య కెమిస్ట్రీ, భన్సాలీ కవితాత్మక కథనం కలిసి.. ఈ సినిమా విమర్శకుల ప్రశంసలతోపాటు ఎన్నో అవార్డులనూ దక్కించుకున్నది.

# వర్జిన్ బాయ్స్ హంగామా

మిత్రశర్మ, గీతానంద్, శ్రీహాన్, జన్నీఫర్ ఇమ్మాన్యుల్, రోనిత్, అన్షుల ముఖ్య పాత్రలు పోషించిన చిత్రం 'వర్జిన్ బాయ్స్'. దయానంద్ గడ్డం దర్శకుడు. రాజా దారపునేని నిర్మాత. ఈ నెల 11న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించారు. అలాగే ఈ సినిమా టికెట్ కొన్న 11మందికి ఐఫోన్లు గిఫ్ట్‌గా ఇస్తామని ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రబృందం ప్రకటించింది.ఈ కథకు కచ్చితంగా సరిపోయే టైటిల్ 'వర్జిన్ బాయ్స్' అని, ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజులు ఉన్నాయని నిర్మాత రాజా దారపునేని తెలిపారు. తమ కాలేజ్ లైఫ్‌లో ఎదురైన కొన్ని సంఘటల ఆధారంగా ఈ కథ తయారు చేశామని, ఇలాంటి సినిమాలు అరుదుగా వస్తాయని దర్శకుడు తెలిపారు. సుజిత్ కుమార్, బబ్లు, అభిలాష్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: వెంకటప్రసాద్, సంగీతం: స్మరణ్‌సాయి, నిర్మాణం: రాజ్‌గురు ఫిల్మ్స్.



# ఘాటీ మళ్లీ వాయిదా

అగ్ర నటి అనుష్క కథానాయికగా క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ'. ఈ సినిమాపై ఆడియన్స్‌లో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ నెల 11న 'ఘాటీ'ని విడుదల చేయనున్నట్టు నిర్మాతలు రాజీవ్‌రెడ్డి, జాగర్లమూడి సాయిబాబు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. ఈ సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్టు 'ఘాటీ' టీమ్ శనివారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్ట్ కూడా పెట్టింది.'సినిమా ఒక జీవనది లాంటిది.. అది ప్రవహిస్తూవుంటుంది.. 'ఘాటీ' కేవలం సినిమా మాత్రమే కాదు. అది ఒక ప్రతిధ్వని.. ఒక అడవిగాలి.. మట్టి నుంచి పుట్టిన కథ.. ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా రావాలనే తపనతో, అత్యున్నత ప్రమాణాలతో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నాం.



## ఆకునూరులో ఘనంగా మొహర్రం వేడుకలు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

మొహరం వేడుకలను పురస్కరించుకొని చేర్యాల పట్టణ మరియు ఆకునూరు, కాశ గుడిసెలు తదితర గ్రామాల్లో సోమవారం ఘనంగా మొహరం వేడుకలను జరుపుకు న్నారు. కాశ గుడిసెలు మరియు ఆకునూరు గ్రామ మసీదు కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ంగా పీరీలను అలంకరించి గ్రామాల్లోని వీధుల్లో ఊరేగిస్తారు. వీధుల గుండా పీరీలు వచ్చినప్పుడు కుల మతాలకు అతీతంగా భక్తులు ఆసన్న, హుస్సేన లకు పూలు, దట్టీలు కట్న కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమంలో కాశ గుడిసెల మజీద్ కమిటీ సభ్యులు హుస్సేన్, సుభాన్, కరిముల్లా, ఫకీర్, ఈ క్రముద్దీన్, చిన్న మదర్, రబిన్, గ్రామస్తులు మరియు ఆకునూరు గ్రామ మసీద్ కమిటీ పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవస్థానంలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమామహేశ్వర ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదినాన ఏకానాం కార్యక్రమం 24 గంటలు నిర్వహించడం జరిగింది .కార్యక్రమం అనంతరం ఉపవాసం ఉన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు పులిహోర అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఆలయ ఈవో ఎంపీ లక్ష్మణరావు ,ఆలయ చైర్మన్ అంబటి రామకృష్ణారెడ్డి , అర్చకులు నార్ల మహేష్ శర్మ మరియు భజన బృందం బోరెడ్డి లింగమ్మ, కేతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, వీరంరెడ్డి మోహన్ రెడ్డి అంజమ్మ ,వీరంరెడ్డి సత్యవతి,మోర్తాల పద్మ,కారంగుల హుస్సేన్ , దొండపాటి వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కేజిబివిని పరిశుభ్రంగా ఉంచాలి

### డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి

**మిర్యాలగూడ, జూలై 7 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం అవంతిపురంలోని కెజిబివినీ పరిశుభ్రంగా ఉంచాలని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి కోరారు. సోమవారం కేజిబివినీ



సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిలో వంట చేసే విధానం వంటకు ఉపయోగించే సరుకులు నాణ్యమైనవా కాదా కూరగాయల నాణ్యత



పరిశీలించారు. పరిసరాలు వంట చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు డ్రైనేజ్, పాఠశాలకు క్రీడా మైదానం ప్యూరిఫైడ్ వాటర్ సౌకర్యం పాఠశాల రికార్డులు తనిఖీ చేయడం జరిగింది ఉపాధ్యాయులు బోధన చేసేటప్పుడు విద్యార్థినిలను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ పార్వతిని ఉపాధ్యాయులను సూచనలు చేశారు. పిచ్చి మొక్కలు తొలగించాలని కోరారు. మధ్యాహ్నం విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలునాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**డిండి, అక్షిత ప్రతినిధి :**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిండి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేశారు. అనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఉద్యమాలు చేయడం వల్లే పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమం లో కుమార్, రామకృష్ణ, శ్రీను, సలయ్య, అనిల్, చిరంజీవి, శ్రవణ్, పాల్గొన్నారు.



## ప్రజావాణికి 104 ఫిర్యాదులు

**మహబూబ్ నగర్, జూలై 7 అక్షిత ప్రతినిధి :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 104 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో వివిధ అంశాలపై సూచనలు చేశారు వర్షాకాలంలో వన మహోత్సవం కార్యక్రమం లో బాగంగా మొక్కలు నాటేందుకు సంబంధిత అధికారులు నిర్ణయించిన లక్ష్యం మేరకు ఈ నెల 10వ తేది లోగా వంద శాతం గుంతలను తీసి సిద్ధంగా ఉంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించి నిర్దేశించిన యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి





### రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాల యంలో సోమవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ రత్నాకర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా మంత్రిగారు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జటిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఏసీబీ చిక్కిన డీటి జావీద్

**మిర్యాలగూడ, జూలై 7 అక్షిత ప్రతినిధి :**



అవినీతికి పాల్పడుతున్నాడని సస్పెండ్ అయిన మిర్యాలగూడ పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ ఎస్కే జావేద్ ను అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)అధికారులు అరెస్టు చేశారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో అక్రమ పిడిఎస్ బియ్యం రవాణా జోరుగా సాగింది. మిర్యాలగూడ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పీడిఎస్ వాహనాల్లో జోరుగా రవాణా అయ్యింది. పోలీసులు కొన్ని వాహనాలను పట్టుకుని 6ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేసి వాహనాలు, బియ్యం సీజ్ చేయడం జరిగింది. వాటిని పౌరాసరఫరాల శాఖకు అప్పగించారు. వాహనాలు విడుదల చేసేందుకు లక్ష రూపాయలు వాహనదారుడి నుంచి డిప్యూటీ తహశీల్దార్ డిమాండ్ చేశారు. దీంతో విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అతన్ని సస్పెండ్ చేశారు. అప్పటినుండి పరారీలో డిటి ఉండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు గాలించి పట్టుకున్నారు. నిందితుడిని ఎసిబి కోర్టులో హాజరు పరచినట్లు తెలిసింది.

## అడ్డగూడూరులో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:**

అడ్డగుడూర్ మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలెంల నరేష్, పనుమటి సతీష్, దప్పు మల్లేష్,అలువాల శంకర్,బాలెంల బుచ్చి మల్లయ్య,నీర్మాల వెంకన్న, గజ్జెల్లి కృష్ణ,బాలెంల రాజు,పనుమటి సుధీర్, దప్పు యాదగిరి, బాబురావు, ఆయోధ్య, వంశి, లింగయ్య తధితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎం ఆర్ పి ఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం

### పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఎం ఆర్ పి ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న పుట్టిన రోజు సందర్భంగా శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ సిద్దిక్ నగర్ లో అంబేద్కర్ సర్కిల్లో డివిజన్ నాయకులు జగపతి అంజయ్య మాదిగ ఆధ్వర్యంలో జాతీయ సీనియర్ నాయకులు కుమ్మరి సత్యనారాయణ మాదిగ తిరుపతి రెడ్డి,భాస్కర్ ఆర్య వైశ్య,యాదయ్య గౌడ్, సాగర్ చౌదరి,రవీందర్ రెడ్డి,రాము యాదవ్,యాదగిరి యాదవ్,నందు మాదిగ,నయిమ్ భాయ్,గణపతి,దిలీప్, వరలక్ష్మి మాదిగ,సరోజ చిందు కులం శేఖర్ చిందు కులం,రాము మాదిగ,బసవరాజు మాదిగ,సదర్ సాయి,శేఖర్ మాదిగ,దాసు మాదిగ నర్సింగ్ మాదిగ,కృష్ణ



మాదిగ, రఘులు అందరూ కలిసి పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణ, చేయడం జరిగింది. అనంతరం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియచేసుకోవడం జరిగింది. అనంతం బస్తి పెద్దలకు శ్రేయోభిలాశులకు సన్మానం చేయడం జరిగింది. అనంతరం ఎం ఆర్ పి ఎస్ సీనియర్ జాతీయ నాయకులు కుమ్మరిసత్యనారాయణ మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ 30 ఏండ్ల పోరాటాన్ని వాస్తవాలను ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితాలను ఆరోగ్య శ్రీ పథకం, ఎలా వచ్చింది, వృద్ధులు, వితంతులు, వికలాంగులు పింఛన్లు ఎలా వచ్చాయి, రేషన్ బియ్యం పెంపు, ఎస్సీ, ఎస్టీ ప్రమోషన్ లలో రిజర్వేషన్లు పెంపు, ఆర్ టీ సి సంస్థను కాపాడుకోవడం,మరి ఎన్నో విషయాలను తెలియచేయడం జరిగింది... రాబోయే రోజుల్లో సామాజిక ఉద్యమానికి అందరూ తోడు అండగా ఉండాలని ఐత రమేష్ మాదిగ, కోడిచెర్ల ప్రేమ్ కుమార్ మాదిగ లు పిలుపు ఇవ్వడం జరిగింది.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 8 జూలై 2025 పేజీలు : 8


**సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి**



వార్త 8లో

# రైతులకు సత్వర న్యాయం చేయాలి

## నల్లమోతు భాస్కర్ రావు

**మిర్యాలగూడ/దామరచర్ల, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామపరిధిలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి భూములు ఇచ్చిన తాళ్ళవీరప్పగూడెం గ్రామ రైతులకు సత్వరం న్యాయం చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి నల్లమోతు భాస్కర్ రావు కోరారు. సోమవారం మాజీ ఎంపీటీసీ రాయికింది సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ మొదటగా స్టేషన్ నిర్మాణ ప్రతిపాదన వచ్చినప్పుడు అప్పటి ఎమ్మెల్యేగా ముందుండి ఈ ప్రాంత నిరుద్యోగ యువతి , యువకులకు ఉపాధి కల్పించే విధంగా ప్రాంత సంపూర్ణ అభివృద్ధి కొరకు భూసేకరణ చేపట్టి ఎక్కడ ఎలాంటి అవాంతరాలు లేకుండా



రైతులందరిని ఒప్పించి వారి సాగు భూములు ఇప్పించడం జరిగిందన్నారు. ఒక గ్రామపంచాయతిని పూర్తిగా వారి భూములు, ఇళ్లు తీసుకొని ఖాళీ చేయించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద వారికి శాంతినగర్ గ్రామంలో ...మిగతా 2లో



## సి.ఐ పి.శివప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపిశ్రేణులు

వార్త 8లో



## సిద్దేశ్వర స్వామి స్వాగత ఆలయ తోరణానికి భూమి పూజ...

వార్త 8లో

## పల్లాను పరామర్శించిన కొమ్మూరి



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

ఇటీవల ఎర్రవెల్లి కెసిఆర్ ఫామ్ హౌస్ వద్ద కాలుజారి పడిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని, సోమవారం జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పరామర్శించి పల్లా తో మాట్లాడుతూ యోగ క్షేమాలు తెలుసుకుని ప్రజా జీవితంలోకి తొందరగా రావాలని కోరారు.

## రీయింబర్స్మెంట్ ప్రభుత్వాల బిక్షా కాదు విద్యార్థుల హక్కు

విద్యార్థుల స్కాలర్షిప్‌లపై బిఆర్ యస్ కాంగ్రెస్ దోందు దోందే

విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పునాదులు కదులుతాయి

పట్టణంలో భారీ ర్యాలీ ధర్నా

ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్




వార్త 2లో



## హఫీజ్ పేట్ డివిజన్ లో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

వార్త 8లో

# రీయింబర్స్మెంట్ ప్రభుత్వాల బిక్షా కాదు విద్యార్థుల హక్కు

## విద్యార్థుల స్కాలర్షిప్ లపై బిఆర్ యస్ కాంగ్రెస్ దోందు దోందే

## విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పునాదులు కదులుతాయి

## పట్టణంలో భారీ ర్యాలీ ధర్నా

## ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్



**మిర్యాలగూడ, జూలై 7 అక్షిత ప్రతినిధి :**

ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటీ శంకర్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల కాలంగా ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఫీజు రియంబర్స్ మెంట్ , స్కాలర్షిప్స్ అనేది ఆర్థికంగా వెనుకబడిన పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అవకాశాలను అందించడానికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అది ఎవరి బిక్ష కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు ఉన్నత విద్య అందుకుని సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండటం ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు గత 6 సంవత్సరాల నుండి రూ. 8,000 కోట్లపై ఫీజు రియంబర్స్ మెంట్ , స్కాలర్షిప్స్ రాకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఈరాష్ట్రంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన విద్యార్థులకు స్కాలర్షిప్స్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. భారత దేశంలోనే విద్యాశాఖ మంత్రి లేని రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రమన్నారు. ప్రజాపాలన పేరుతో మాయమాటలు చెప్పుతూ కాలం గడుపుతుందన్నారు. అదేవిధంగా స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టబడుతున్నాయన్నారు. సమస్యపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సకాలంలో స్కాలర్షిప్స్ రాక విద్యార్థుల జీవితాలపై తీవ్రమైన ప్రభావం చూపుతోందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ సకాలంలో చెల్లించకపోతే, విద్యార్థులు కళాశాల ఫీజులను స్వంతంగా చెల్లించలేక, విద్యను మధ్యలోనే ఆపివేయాల్సి వస్తుందన్నారు. సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ఆలస్యం కావడంతో లక్షలాది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు అప్పులు తీసుకోవడం లేదా పార్ట్-టైమ్ ఉద్యోగాలు చేయడం వంటి కఠిన ఎంపికలను ఎదుర్కొన్నారన్నారు. ఇది వారి విద్యా నాణ్యతను దెబ్బతీసిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుందన్నరు. ప్రభుత్వం స్కాలర్షిప్లను విడుదలలో పారదర్శకత లేకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం యొక్క నీతి లేని రాజకీయ వైఖరిని బహిర్గతం చేస్తుందన్నారు. విద్యా సంస్థలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధులు సకాలంలో చెల్లించకపోతే, కళాశాలలు విశ్వవిద్యాలయాలు ఆర్థిక సంక్షోభంలో ఒరిగిపోతాయన్నారు. విద్యా నాణ్యతను దెబ్బతీస్తుంది, ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యం అవుతాయనీ మౌలిక సదుపాయాల అభివృద్ధి స్తంభిస్తుందన్నారు. ఈ విధంగా ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యా వ్యవస్థ మొత్తాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తుందన్నారు. అంతేకాక సామాజిక అసమానతలు మరింత పెరుగుతాయన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఎక్కువగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం తీసుకురావడం జరిగిందన్నారు. నిధులు ఆలస్యమవడం వల్ల విద్యార్థులు విద్యా అవకాశాలను కోల్పోతారు, సామాజిక ఎదుగుదలను అడ్డుకుంటుందన్నారు. ప్రభుత్వం సామాజిక న్యాయ హామీలను ఒక ఊహాజనిత ఆలోచనగా మార్చేస్తుందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడం అనేది ప్రభుత్వం నిర్లక్ష్యం, అసమర్థత, స్పష్టంగా కనబడుతుందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బకాయిలను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదానాయక్ డివిజన్ అధ్యక్షులు జగన్నాయక్ జిల్లా కమిటీ సభ్యులు నుమాన్, ప్రసన్న, సంపత్, డివిజన్ ఉపాధ్యక్షుడు అనిల్, డివిజన్ కమిటీ సభ్యులు అఖిల్, కోటేష్, సాయి, మణి, బన్నీ, తరుణ్, కిరణ్, వెంకటేష్, రఘు పాల్గొన్నారు.

# రైతులకు సత్వర న్యాయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వారికి ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా తాళ్ళవీరప్పగూడెం గ్రామంలో ప్రజలు , రైతులు ఆరోజు భూసేకరణకు అభ్యంతరం తెలిపితే అప్పటి విధ్యుత్ శాఖ మంత్రి,జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి, ఇప్పటి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలతో స్వయంగా గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి స్టేషన్ రావటం వల్ల అందరికీ లాభం జరుగుతుంది. పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని చెప్పి భూసేకరణ చేయించామని ఇప్పటి పాలకులు ఇవేమీ తెలియకుండా ఏదో కొద్ది మందికి ఉద్యోగాలు కల్పించి మిగతా వారిని పట్టించవకోవటం లేదనీ అవసరమైతే ఒక ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్ళి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని సియం రేవంత్ రెడ్డిని సైతం కలిసి ఈ ప్రాంత ప్రజలకు రావలసిన ప్రయోజనాలను, స్టేషన్ నిర్మాణం చేపట్టి నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చుదాకా వదిలిపెట్టే ప్రశక్తే లేదని స్పష్టం చేశారు. కార్యక్రమములో దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎండి. యూసుఫ్, అంగోతు హాతీరాం నాయక్, కటికం సైదులురెడ్డి, సోము సైదిరెడ్డి, దారగని వెంకటేశ్వర్లు, కొనకంచి సత్యనారాయణ, కొనకంచి నర్సయ్య, నల్లబద్దీ సైదయ్య, గోవిందు, కందుల నాగిరెడ్డి, ప్రకాష్ నాయక్, పర్షియా నాయక్, లింగిరెడ్డి, హానిమి రెడ్డి, నేనావత్ బాలునాయక్, కొటియ నాయక్, వినోద్ నాయక్,అనిల్ నాయక్, సురేష్ నాయక్, గ్రామ ప్రజలు, రైతులు, యువకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంద కృష్ణ మాదిగకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన : ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

## వనపర్తి ఐక్యవేదికకు అన్ని విషయాల్లో మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చిన మంద కృష్ణ మాదిగ.



**వనపర్తి,అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు ఆరోగ్యశ్రీ కు మార్గదర్శిగా, వికలాంగుల పెన్షన్‌కు సూత్రధారిగా, దళిత మాదిగల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఉద్యమ నేత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం.ఆర్.పి.ఎస్.) వ్యవస్థాపకుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలు సికింద్రాబాద్ పార్శిగుట్టలోని ఎం.ఆర్.పి.ఎస్. కేంద్ర కార్యాలయంలో జరిగింది. శుభాకాంక్షలు తెలిపేందుకు వనపర్తి జిల్లా నుంచి అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, తీన్మార్ మల్లన్న టీం వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఉద్యమంలో కలిసొచ్చిన అనుభవాల నేపథ్యంలో మంద కృష్ణ మాదిగను ఘనంగా సన్మానించి ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా మం దకృష్ణ మాదిగ మాట్లాడుతూ వనపర్తి అఖిలపక్ష ఐక్యవే దికకు నా సంపూర్ణ సంఘీభావం ఉంది. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నన్ను సంప్రదించండి," అని పేర్కొన్నారు. కార్యక్రమ ంలో చరణ్, కృష్ణయ్య, రాము, నాగరాజు, పాల్గొన్నారు.

# మహిళా సోదరీమణులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం..

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సోమ వారం రోజు ప్రత్యేక పట్టణ మహిళా సమైక్య మీటింగ్ ను కార్పొరేటర్ వార్డ్ ఆఫీసులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన వడ్డీ లేని రుణాలను 2023 - 2024 మరియు 2024- 2025 సంవత్సరానికి గాను ప్రభుత్వము ఈ వారంలో జమ చేయడానికి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వార్డ్ స్థాయిలో సమైక్య మీటింగ్ లను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను అందరికీ తెలియజేయవలసిందిగా సూచించమని అన్నారు. సర్కిల్ పరిధిలో మంజూరైనటువంటి వడ్డీ లేని రుణాల చెక్కులను త్వరలోనే నియోజకవర్గం వారీగా పంపిణీ కార్యక్రమం చేపడతామని అన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**





మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ తెలంగాణలి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు 34 వ వార్డు గాంధీ నగర్ లో ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణలి జిల్లాల అధ్యక్షులులి చింతా బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి , కోదాడ నియోజకవర్గం ఇన్చార్జి , బాణాల అబ్రహం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది స్థానిక కోదాడ పట్టణంలో గాంధీ నగర్ లో నూతన దిమ్మెను ఏర్పాటు చేసుకొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా చింతాబాబులి మాదిగ మాట్లాడుతూ. 1994 జులై ఏడో తారీఖున ప్రకాశం జిల్లా ఈదు ముడి గ్రామంలో మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం అంచలంచలుగా ఎదిగి చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు 31 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో మాదిగ రిజర్వేషన్ పోరాటం కోసం అమరులైన మాదిగ అమరులను స్మరించుకొని వారి త్యాగఫలమే ఎస్సీలు ఏబిసిలుగా ఏర్పాటైనదని పేర్కొన్నారు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమంలో ఎంతోమంది మాదిగలు జైలు పాలై తమ జీవితాలను త్యాగం చేశారన్నారు ఈరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ను మాదిగలు ఎగరవేయడం జరిగిందన్నారు ఈరోజు మాదిగలం అనే చెప్పుకునే ఆత్మ గౌరవాన్ని పెంచింది ఎంఆర్పిఎస్ జండా అని తెలిపారు ఎమ్మార్పీఎస్ ఉద్యమం సమాజంలో అనేక మార్పులకి కారణమైంది రాజశేఖర్ రెడ్డి గవర్నమెంట్ లో గుండె జబ్బుల కోసం ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి రావడానికి మాదిగ దండోరా స్ఫూర్తిని తెలియజేశారు వికలాంగుల పెన్షన్ ఉమ్మడి రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులపై స్పందించిన ఘనత మాది గ దండోరా ఉద్యమానికి చెందుతుంది ఉన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ నాయకులకు ఎమ్మార్పీస్ నాయకులకి కార్యకర్తలకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఉద్యమంలో పాల్గొన్న పరోక్షంగా మద్దతు తెలిపిన అన్ని పార్టీ నాయకులను సన్మానించుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మంపాటి శ్రీను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు 34 వ వార్డు మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి టిఆర్ఎస్ నాయకులు చీమ శీను ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నెమ్మది సురేష్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లి పల్లెటి లక్ష్మణ్ మాదిగ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం మాదిగ పట్టణ అధ్యక్షులు ఏర్పులలి చిన్నిమాదిగ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు కోదాడ మండల అధ్యక్షులు నార్కట్ల ప్రసాద్ మాదిగ జిల్లా కార్యదర్శి బోల్లెపోగు స్వామి మాదిగ ఎమ్మెస్ ఆఫ్ నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు సోంపంగు శ్రీను మండల్ నాయకులు కాసర్లరాజు , ఇటికల మధు , కందుల జగదీష్ , చింత వినయ్ , కందుల జగదీష్ , ఏర్పుల రాఖి , వంగూరు వంశీ , చింత విక్రం , చింత రాహుల్ , బోల్లెపోగు రాజేషు , గోపి , విక్రమ్ , ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు మాదిగ పాల్గొన్నారు .

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం.

**దుబ్బాక అక్షిత ప్రతినిధి**

: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రం రాయపోల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ దుబ్బాక ఇన్చార్జి మైస రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి, సిద్దిపేట జిల్లా దిశా కమిటీ సభ్యులు భాగన్నగారి రవీందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ కోసం పోరాడుతూనే వికలాంగుల పెన్షన్, గుండె జబ్బులు ఉన్న పిల్లలకు ఉచితంగా ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు మందకృష్ణ ఆలోచనేనన్నారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 61వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బందారం సంతోష్, ప్రధాన కార్యదర్శి టెంకంపేట నర్సింలు, ముంగిసపల్లి తాజా మాజీ సర్పంచ్ రామొల్ల స్వామి,ప్రచార కార్యదర్శి కొన్ని%శీ%టి రాజు, కోశాధికారి కొన్నింటి లక్ష్మణ్, అధికార ప్రతినిధి తుడుం ప్రశాంత్, నర్సింగారావు, గ్రామ అధ్యక్షులు తిప్పార%శీ% శ్రీకాంత్, తుడుం ప్రకాష్, కూచిగారి మధు, మాసాన్ పల్లి కనుకయ్య,స్వామి,ఉషణగల్ల ఎల్లయ్య, లక్ష్మణ్,గుని కుమార్, దయ్యాల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వపాఠశాలకు2003 -2004ఎస్ ఎస్ సి బ్యాచ్ 25000 రూపాయలు అందించారు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలంలో గల అయినా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఎస్ఎస్ సి 2003-2004 బ్యాచ్ కు చెందిన వారు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తాగునీటి అవసరం కొరకు25000 రూపాయల వాటర్ ఫిల్టర్ జనగాం శ్రీకాంత్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు జె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల యొక్క సహకారం చాలా అభినందనీయమని విద్యార్థుల యొక్క ఆరోగ్యం బావుంటుందని అన్నారు.ఇక ముందు కూడా ఇలాంటి సహకారం అందించాలని అభిప్రాయపడ్డారు. జనగాం శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు త్రాగడానికి తాగునీరు కొరకు వాటర్ ఫిల్టర్ రిపేర్ చేయించడం జరిగింది అని అన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ బాటిళ్లలో వాటర్ తాగకూడదని స్టీల్ గ్లాసులు ఇవ్వడంజరిగిందిఅనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మున్సిపల్ సర్కిల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో ఇన్చార్జ్ మునిరాతి అరుణ్ కుమార్ మాదిగ విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు అలాగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60 వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ మేడ్చల్ జిల్లా




ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ కూకట్పల్లి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముత్యపాక శ్రీనివాస్ మాదిగ ఇస్రాం రమేష్ మాదిగ సంఘీ మహేష్ జిల్లా మహిళా నాయకురాలు నడిమి దొడ్డి సలోమి మాదిగ మహేశ్వరి రామడుగు సిద్దయ్య ఇందూరం తిరుపతి బూరు రవి గడ్డం కురుమయ్య భూమయ్య కనుమూరి కురుమయ్య లక్ష్మి సరూప వనజ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

## పని గంటల పెంపు జీవో 282 ను రద్దు చేయాలి.

## దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం మద్దతు.

అక్షిత ప్రతినిధి.




సోమవారం పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం వడ్డే సైదా అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సమ్మె సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడ్ లుగా చట్టం చేసిందని ఈ చర్య కార్మిక హక్కులను కాలు రాసే విధంగా ఉందని వెంటనే చట్టాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ చట్టం వల్ల కార్మికుల సంఘం పెట్టుకునే హక్కును కోల్పోతున్నారని వెంటనే రద్దు చేయాలన్నారు. కార్మికుల కనీస వేతన చట్టం అమలు చేయాలని ఆశ వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు గ్రామపంచాయతీ వర్కర్లు సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటల పెంపు జీవో 242 తీసుకువచ్చిందని దీని ద్వారా కార్మికులపై పని భారం పెరుగుతుందని ఎన్నో త్యాగాలతో ఎనిమిది గంటలు పని విధానం కార్మికులు నేడు పని ప్రారంభించే విధంగా పని గంటలు పెంచడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు సమస్యలను పరిష్కరించటం కోసం 9న దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు గ్రామపంచాయతీ వర్కులు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మటేష్ మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య మాజీ సర్పంచ్ గుర్రం ధన మూర్తి మండల నాయకులు వడ్డే సైదయ్య దొరికొండ వెంకటేశ్వర్లు నన్నే పొంగ రమేష్ మాతంగి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్.

## . హరితసేన హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంజమూరి రాజేష్ ఆధ్వర్యం లో మొక్కలు నాటడం జరిగింది.



నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.

హరితసేన హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంజమూరి రాజేష్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల. ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఇంజమూరి శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు శ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా మొక్కను నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు ప్రతీ ఒక్కరూ మూడు మొక్కలు నాటిని ఈ ప్రకృతి ని కాపాడాలి అన్నారు. మొక్కలు పెంచడం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం లో అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య, రాపోలు నవీన్, ఉపేందర్, పున్నయ్య, నాగార్జున్, కనుక జోసెఫ్, వెంకన్న, కళావతి, మోక్షిత్, స్మరణి, పర్ష, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 35 వేల వ్యయంతో టై బెల్టులు ఐడి కార్డులు పంపిణీ

## -విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం /అక్షిత బ్యూరో :



ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం జెడ్పిహెచ్ఎస్ ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న సుమారు 360 మంది విద్యార్థిని విద్యార్థులకు గత పది రోజుల క్రితం ఇచ్చిన మాట ప్రకారం టై బెల్ట్ మఐడి కార్డ్స్ తన సొంత నిధులు 35000 రూపాయలు వెచ్చించి తయారీ చేయించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విదార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు ఇచ్చిన మాట ప్రకారం వారికి కావాల్సిన టై బెల్ట్ ఐడి కార్డ్స్ అందించినందుకు విదార్థిని విద్యార్థుల తరుపున పాఠశాల ఉపాధ్యాయ బృందం తరుపున సురేష్ నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ నేటి పౌరులే రేపటి భావి భారత తరాల మేధావులుగా తయారవ్వాలని తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అలాగే పాఠశాలకు మునుముందు ఏ సమస్య ఉన్న నా వంతు సహాయంగా తక్షణమే మీ అన్నగా ఎల్లవేళల తోడుగా ఉంటానని భరోసా కల్పించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి మారెమ్మ తల్లి గుడి డైరెక్టర్ దండి రామారావు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి వెంపటి వెంకన్న కళ్లెం శేష్ రెడ్డి ఎర్ర శేఖర్ సెరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రమేష్ అశోక్ యాదగిరి శివ లింగం రామారావు సురేందర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని పేదల పెద్ద దిక్కు ఇందిరమ్మ ఇండ్ల పథకం

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే మంత్రి కొండా సురేఖ సహకారం తో22వ డివిజన్ లో పోచంమైదాన్ లో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల భూమి పూజ లైవ్ జియో టాకింగ్ తో కార్యక్రమం స్థానిక కార్పొరేటర్ " బస్వరాజ్ కుమారస్వామి ఆధ్వర్యంలో వార్డ్ ఆఫీసర్ స్రవంతి, సామ్యూల్ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ జన్ను చిన్న సుధాకర్, బండి రమేష్, గాడి పెల్లి మౌనిక డివిజన్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ జన్ను ప్రమోద్ పంగా దాయానంద్ , సుంచు రాజు , సుంచు మల్లేష్ , ప్రేమ్ రాజ్ నరేష్ ప్రశాంత్, ఇసంపల్లి మహేష్, సురేష్, అనిల్, మధు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థిని ఇంజనీరింగ్ పూర్తి చేయడానికి మిరియాల ప్రీతం ఆర్థిక సాయం

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:

పిఎస్ఎస్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిల్వర్ ఓక్స్ స్కూల్ బాచుపల్లి లో నిర్వహించిన 23వ వార్షికోత్సవ సంబరాలకు హాజరైన మిరియాల రాఘవరావు, మిరియాల ప్రీతం లు పిఎస్ఎస్ ట్రస్ట్ సభ్యులను వాళ్ళ పనితీరును మెచ్చుకుని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థినీ ఇంజనీరింగ్ పూర్తి చేయడానికి 1,25,000 కాలేజ్ ఫీజు ను చెక్కు ద్వారా సంస్థ చైర్మన్ పి.శ్రీనివాస్ కి అందజేశారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేర్కోవాలని, సమాజ సేవ చేయాలనీ సూచించారు. తమ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ కె నాగేశ్వర్, టర్బో మధు, పరదేశి నాయుడు, సాయి పిఎస్ఎస్ ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

మాదిగ జాతి అస్తిత్వం ఆత్మగౌరవం తో పాటుఅనేక కుల ఉద్యమాలకు పురుడు పోసిన ఉద్యమమే ఎమ్మార్పీఎస్.నాటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 జులై 7 తేదీన ప్రకాశం జిల్లా ఈదుమూడీ అనే గ్రామంలో ఏర్పడి నేటికి సరిగ్గా 31 సంవత్సరాలు.రాజ్యాంగ పలాలు రిజర్వేషన్లు ఎస్సీ లో ఉన్న అన్ని ఉపకులాలకు సమాన పంపిణీ సామాజిక న్యాయం జరగాలని జనాభా నిష్పత్తి ప్రకారంగా రిజర్వేషన్ల వర్గీకరణ జరగాలని చేసిన పోరాటం విజయం సాధించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు తిరుమలగిరి మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ లో ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మున్సిపాలిటీ ఇన్చార్జి కందుకూరి మహేష్ మాదిగ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్యక్రమాన్ని నిర్దేశించి మహేష్ మాదిగ మాట్లాడుతూ రాజ్యాంగంలో అంబేద్కర్ గారు కల్పించిన రిజర్వేషన్లు జనాభా నిష్పత్తి ప్రకారం అందాలని సామాజిక న్యాయమైన ఎస్సీలకు కల్పించిన రిజర్వేషన్లను వర్గీకరించాలని గత 31వ సంవత్సరాలుగా భారతదేశ చరిత్రలోనే ఈ తెలుగు నేల మీద అనేక బలమైన ప్రజా ఉద్యమాలు మిలిటెంట్ పోరాటాల నిర్వహించి ప్రజలు ప్రజాస్వామిక వాదులు అందరి మద్దతుతో ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మరియు



సమాజంలో అన్ని వర్గాలైన వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ల కోసం మరియు గుండె జబ్బు చిన్నారుల కోసం చేసిన ఉద్యమ పోరాటమే ఆరోగ్యశ్రీ కార్డుగా మారిందని ఎస్సీ ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అత్యాచారక నిరోధక చట్టం తదితర అంశాలపై రాజీలేని పోరాటం చేసి సాధించింది కేవలం మందకృష్ణ మాదిగని తెలిపారు.ఇక భవిష్యత్తులో సమాజంలో అన్ని వర్గాల పేద ప్రజల సంక్షేమం కోసం జరిగే పోరాటంలో ప్రజలు ప్రజాస్థానిక వాదులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కందుకూరి నరసింహ నాయుడు ,కందుకూరి మల్లయ్య, పానగంటి శ్రీనువాస్, ఎర్రబెల్లి వెంకన్న ,జేరిపోతుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సూరారం ఎక్స్‌రోడ్‌లో ప్రమాదకర ట్రాన్స్ఫార్మర్ అక్కడ నుండి తీసివేయ్యాలి

## సామాజిక పర్యావరణ కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

సూరారం ఎక్స్‌రోడ్‌లో ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ఫార్మర్‌ను వెంటనే జరపి పక్కకు తీసివేయాలని సామాజిక పర్యావరణ కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ అధికారులకు విజ్ఞప్తి చేసారు. ట్రాన్స్ఫార్మర్ రహదారిపై అడ్డంగా ఉండటంతో భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు వెళ్లే సమయంలో తగిలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. ఇప్పటికే ఒకసారి వాహనం ప్రమాదం జరిగిన సంఘటన అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు , భవిష్యత్తులో మళ్ళీ అలాంటి ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వారు చెప్పుకొచ్చారు. ఈ సమస్యపై ఎన్నిసార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోలేదన్ని ఆవేదన వ్యక్తం చేసారు . ఇటీవల జోనల్ కమిషనర్, సర్కిల్ కమిషనర్‌లకు కూడా






వినతిపత్రం అందించామని, జోనల్ కమిషనర్ స్పందిస్తూ త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. అంతేకాకుండా, జంట సర్కిళ్లలో అనుమతులేమి లేకుండా రోడ్లపై ట్రాన్స్ఫార్మర్‌లు ఏర్పాటు చేయడం ప్రమాదకరమని, భవిష్యత్తులో పైప్ లైన్ లేదా ఇతర అభివృద్ధి పనుల కోసం రహదారిని తవ్వక తప్పదని పేర్కొన్నారు. మున్సిపల్ అనుమతి లేకుండా ఇలా రోడ్లపై ట్రాన్స్ఫార్మర్‌లు పెట్టకుండా జీహెచ్ఎంసీ అధికారులు విద్యుత్ శాఖకు నోటీసులు జారీ చేయాలని కోరారు. ఇదిలా ఉండగా, జోనల్ పరిధిలో నాణ్యతలేని ప్లాస్టిక్ ఉత్పత్తులపై నియంత్రణ విధించాలని, దేవస్థానాల వద్ద పండుగల సమయంలో ప్లాస్టిక్ కవర్లను నివారించాలని రవీందర్ ముదిరాజ్ కోరారు. ప్లాస్టిక్ కవర్లను పంపిణీ చేయకుండా బోనాల పండుగ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులకు ప్రభుత్వం చెక్కులు ఇచ్చే సమయంలో ఈ హెచ్చరికలు తప్పక చెయ్యాలని సూచించారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సప్లై చేయాలి...

## మంత్రి ఎరువుల విషయంలో అసంబద్ధమైనటువంటి ప్రకటన చేయడం వల్లనే ఈ పరిస్థితి....

## కనగాల వెంకట్రామయ్య...

**కోదాడ అక్షిత ప్రతినిధి**

రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సప్లై చేయాలి అని బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కనగాల వెంకటరామయ్య సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో పార్టీ కార్యాలయంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలేవోలు చిట్టిబాబు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వంపై ఎరువుల విషయంలో అసంబద్ధమైనటువంటి ఒక ప్రకటనలు చేయడం వల్ల రైతులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగ మొత్తం గందరగోళంగా తయారైంది. యూరియాను బ్లాక్ మార్కెట్ కి అదేవిధంగా కృత్రిమ యూరియా కొరతకి పరోక్షంగా కారణమైన విషయం మనందరికీ కూడా తెలిసిన విషయం అన్నారు. ముఖ్యంగా చూసినట్లయితే గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశం మొత్తంలో కూడా వ్యవసాయ రంగాన్ని అనేక రకాలుగా ప్రోత్సహిస్తూ అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటున్న విషయం మనందరికీ కూడా తెలుసు అన్నారు. గతంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతాంగానికి ఎరువుల విషయంలో ఎన్ని రకాలుగా ఇబ్బందులు అయినాయి ఎరువుల కోసం దుకాణాల వద్ద గోదాముల వద్ద పోలీసులతో లాటి చార్జీలు జరగడం కాకుండా రైతులకి గాయాలైనటువంటి పరిస్థితి ఒక కట్ట యూరియా తీసుకోవాలంటే చెప్పులు లైనులో నిలబడిన పరిస్థితులు ఉన్నాయన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకి ముఖ్యంగా ఎరువుల విషయంలో ఏనాడు కూడా కొరత రాకుండా సఫీషియెంట్ గా ఉండే విధంగా ముందుగానే ప్లాన్ చేసుకొని ఖరీఫ్ గాని రబి గాని కావాల్సిన ఎరువులు పథకం ప్రకారంగా దశలవారీగా పంపించేటటువంటి ఒక ఆనవాయితీ నరేంద్ర మోడీ చేశారు అని తెలిపారు. యూరియాను అధిక మొత్తంలో ప్రాథమిక సహకార సంఘాలకు సప్లై చేసిట్లయితే ఈ పరిస్థితి రాకుండా ఉండేది అన్నారు. అదేవిధంగా హైదరాబాద్లో ఉన్నటువంటి కంపెనీ డీలర్లు ఎవరైతే ఉన్నారో వాళ్లు రిటైల్ డీలర్లకి వాళ్ళు దగ్గరకు సప్లై చేయాల్సినటువంటి అవసరం చేయాలి. ఏది ఏమైనా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం బురదజల్లే ప్రయత్నం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా రైతులకు ఇబ్బంది లేకుండా సప్లై చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. దీనికి పూర్తిగా కూడా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి రైతులని వెంటనే ఆదుకోవాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కనగల నారాయణ, నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య సిహెచ్ శ్రీనివాస్ మునగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

### -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

### -ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి ఆయన సోమవారం శంఖారావం పూరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం సమయమత్తం అవుతుందని ఎన్నికలు ఎప్పుడూ నిర్వహించిన పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు.గత ప్రభుత్వం పది ఏండ్లు అధికారంలో ఉండి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంచి పైగా లాభాల్లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పరుగులు పెడుతున్నాయని అన్నారు.పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఖర్గే ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో పార్టీ బలోపేతం చేసేందుకు అనుచరించాల్సిన వ్యూహం గురించి చర్చించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే అన్ని మండలాల్లో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సంస్థగా నిర్మాణ కోసం సమష్టి కృషి చేద్దాం అని అన్నారు.అంతే కాకుండా గ్రామస్థాయి నుండి అన్ని కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. సన్నాహక సమావేశాల్లో భాగంగా సత్తుపల్లి నుండి మొదలు పెట్టీ పాలేరు వరకూ అన్ని మండలాల్లో పర్యటించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయంవతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం రాయల నాగేశ్వర రావు మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ గౌడ్ లు మాట్లాడుతూ

స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా ప్రతి గ్రామంలో సమావేశం జరిపి అత్యధిక స్థానాలు గెలుపొందుతామని అన్నారు.ప్రజలకు మేము చేసే అభివృద్ధి సంక్షేమాల గురించి వివరించి ఎన్నికల్లో గెలుపొందుతామన్నారు.

10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కంటే 18 నెలల కాంగ్రెస్ చేసిన అభివృద్ధి సంక్షేమమే ఎక్కువ ఉంది అని అన్నారు.మీరు 10 ఏళ్లలో వేసిన రోడ్ల కంటే మేము 18 నెలల్లో వేసిన రోడ్లు ఎక్కువ అని 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్కసారి కూడా రాములవారి ని దర్శించుకొని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాములవారి ని దర్శించుకొని ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన మేమెక్కడ అని బీఆర్ఎస్ ను నిలదీశారు.మాకు బిఆర్ఎస్ అస్సలు పోటీనే కాదు జిల్లాలో రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ మర్చిపోయారని అన్నారు.9 రోజుల్లో 9 వేల కోట్లు ప్రజలకు రైతు భరోసా వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది



అని గుర్తు చేశారు. అనంతరం సత్తుపల్లిలో ఏర్పాటు చేయనున్న సన్నాహేక సమావేశానికి బయలుదేరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ కు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య హారతి ఇచ్చి తిలకం దిద్ది సాగనంపారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భానోత్ సోమ్లా నాయక్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు దొబ్బల సౌజన్య సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ మొక్కా శేఖర్ గౌడ్ బొడ్డు బొందయ్య సయ్యద్ గౌస్ జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న గజ్జి సూర్యనారాయణ కొంటెముక్కల నాగేశ్వరరావు వడ్డే నారాయణరావు స్వర్ణ నరేంద్ర బోజెడ్ల సతీష్ ఊరుకొండ చంద్రిక నీలవేణి సుగుణ సుకన్య బలుసు లక్ష్మీ సుగుణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# (డీట్)గోడ పత్రిక ఆవిష్కరణ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జియం ఇండస్ట్రియల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేయింజ్ తెలంగాణ గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డా,సత్య శారద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నైపుణ్యం కలిగిన వ్యక్తులకు శుభవార్తగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగలు పొందడానికి వీలుగా ఉచిత నమోదు చేసుకోవాలని నమోదుకై గోడ పత్రికలో సూచించిన స్కానర్ తో మొబైల్ ద్వారా స్కాన్ చేసి బయోడేటా నమోదు చేసినట్లయితే ప్రవేటు ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిబిసిడివో పుష్పలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెంచీలు, డైరీలు, నోటు పుస్తకాలు అందజేత





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామ ప్రాథమిక పాఠశాల హరిజనవాడలో చదువుతున్న విద్యార్థుల కోసం సోమవారం నాడు ఎలిమినేడు గ్రామ రిటైర్డ్ ఉద్యోగి మంచి రెడ్డి వెంకట్ రామ్ రెడ్డి కూతురు మంచి రెడ్డి జయశ్రీ , నర్సిరెడ్డి వారి నానమ్మ, తాతయ్య జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం విద్యార్థులకు సేవ చేసే కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరము కూడా ఎలిమినేడు ప్రాథమిక పాఠశాల హరిజనవాడ విద్యార్థులకు బెంచీలు, డైరీలు,నోటు పుస్తకాల్లో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కలమండల శ్రీనివాసులు, సంతోషిని పాల్గొని దాత అయినటువంటి జయశ్రీ ని శాలువతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ జూనోసిస్ దినోత్సవం- అవగాహన కార్యక్రమం

### ప్రాంతీయ సంచాలకులు పశు వైద్యశాల నేరేడుచర్ల డాక్టర్ కందుల సత్యనారాయణ

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి:**

ప్రపంచ జూనోసిస్ దినోత్సవం అనేది జూనోటిక్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడానికి జూలై 6న జరుపుకునే ఒక రోజు. జూనోటిక్ వ్యాధులు అంటే జంతువుల నుండి మానవులకు లేదా మానవుల నుండి జంతువులకు సంక్రమించే వ్యాధులు. ఈ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రాంతీయ సంచాలకులు పశు వైద్యశాల నేరేడుచర్ల డాక్టర్ కందుల సత్యనారాయణ అవగాహన కల్పిస్తూ సుమారుగా 20



శునకాలకు టీకాలు అందించారు. ముఖ్యంగా రాబిస్ లాంటి వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎండి ఇస్మాయిల్ ఆఫీసు సబార్డినేట్ మరియు శునక ప్రేమికులు వివిధ గ్రామాల నుండి పాల్గొని వారి కుక్కలకు టీకాలు వేయించారు.

# దుబ్బాక గ్రామంలో ప్రధాన రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయాలి

## సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఆర్అండ్ బి డిఈ కార్యాలయంలో వినతి



రామన్నపేట అక్షిత ప్రతినిధి

దుబ్బాక గ్రామంలో గుంతలమయమై అస్తవ్యస్తంగా మారి ప్రమాదాల కారణమవుతున్న రామన్నపేట- అమ్మనబోలు రోడ్డును వెంటనే మరమ్మతులు చేసి సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్ డిమాండ్ చేశారు. సిపిఎం దుబ్బాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయంలో వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ దుబ్బాక గ్రామ పరిధిలో ఉన్న ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా గుంతల మయంగా మారి ప్రయాణికులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. తాత్కాలిక మరమ్మత్తు కోసం మట్టిపోయగా బురద మయంగా మారి ప్రయాణికులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అనేకసార్లు అధికారులకు,ప్రజాప్రతినిలకు విన్నవించిన పెడచేవన పెట్టడం సరికాదని అన్నారు. తీవ్రంగా పేరుకుపోయిన ప్రజా సమస్యను దృష్టిలో పెట్టుకొని తక్షణమే మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గుండాల నరేష్, సిపిఎం గ్రామ శాఖ నాయకులు వేముల అశోక్, గట్టు సుందర్, పుట్టల ఉదయ్ కుమార్,కొమ్ము నరేష్ గట్టు, జ్యోతిబసు పుట్టల,పవన్ గుండాల సాయి,ఏటెల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీకి గురి చేసే జీవో నెంబరు 282 జీవోను రద్దు చేయాలి

## కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :

జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక, కర్షకులుపెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి సమావేశం ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. ఉద్యోగ భద్రతకు విఘాతం కలుగుతుంది. 8గంటల పని దినాలను 12 గంటలకు పెంచడం సరికాదు. కనీస వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలి. ఈఎస్, ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. రైతులకు కనీసం మద్దతు ధర అమలు చేయాలి. ఢిల్లీలో రైతుల చేసినా పోరాటానికి దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనికి నిధులు కేటాయించాలి. 200 రోజుల పని దినాలు పెంచి 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కూలీలకు కూలి వేతన చట్టాలు తీసుకురావాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడంలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. ప్రతి మహిళకు 2500 మహిళా సాధికారిక అమలుకు నోచుకోవడం లేదు. కళ్యాణ లక్ష్మికి, గృహలక్ష్మి నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రవేటు సంస్థలకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతాల మధ్య విద్వేషాలు పెంచి కేంద్ర ప్రభుత్వం తమ పబ్బం గడుపుకుంటుందన్నారు. కార్మికులకు, కర్షకులకు నష్టం కలిగించే ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, కర్షకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ప్రజా సంఘాల నాయకులు పగడాల యాదయ్య ,చంద్రమోహన్, మధుసూదన్ రెడ్డి, కందుకూరి జగన్, సుమలత, కవిత, ప్రకాష్ కరాత్, శంకర్, పంది జగన్, గణేష్, విజయమ్మ, సామెల్, ప్రణయ్, నరసింహ, అంజయ్య, రామచందర్, జంగయ్య బుగ్గ రాములు ఎల్లేశ, సప్న తదితరులు పాల్గొన్నారు.




# యువత స్వయం కృషితో ఎదగాలి

## టి పి సి సి కార్యదర్శి మర్రి నిరంజన్ రెడ్డి





ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల కేంద్రంలో లింగంపల్లి గ్రామానికి చెందిన బూర శివ గౌడ్‌లి ఏర్పాటుచేసిన మన ఫాస్ట్ ఫుడ్, బిర్యాని సెంటర్ ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. బూర శివ గౌడ్ కుటుంబ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డిని ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఎదగాలని సూచించారు.పరిశుభ్రత పాటించి, నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు కస్టమర్లకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి, సదానందం, ప్రదీప్ రెడ్డి, మూర్తి, ఐలేష్ యాదవ్, మహేష్ గౌడ్, శ్రీనివాస్, బాలరాజ్, ధనరాజ్, చరణ్, భరత్, మధు మరియు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

వరంగల్, అక్షిత బ్యూరో:.

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి,ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 78 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 37, కలెక్టరేట్ కు 6, జిల్లా పంచాయతీ శాఖకు సంబంధించిన 6 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 29 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఖాదీ కార్మికుల ప్రోత్సాహించుటకుప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా ఖాదీ వస్త్రాలు ధరించి హాజరు కావాలన్నారు.



# మియాపూర్ నూతన సి.ఐ పి.శివప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపిశ్రేణులు.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు మియాపూర్ పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన సీఐ పి శివ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాల తో సత్కరించి, శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాణిక్యరావు, గుండె గణేష్ ముదిరాజ్, పట్టాభిరామ్, విజయేందర్ సింగ్ ,జాజీరావు శీను,రాము, రవికాంత్, డేవిడ్,నరేష్, మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# సిద్దేశ్వర స్వామి స్వాగత ఆలయ తోరణానికి భూమి పూజ...

## దాత వల్లాద్రి చందన రమణారెడ్డి....

**జనగామ/బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొడవటూరు సిద్దేశ్వర స్వామి సిద్దుల గుట్ట ఆలయానికి మండల కేంద్రమైన బచ్చన్నపేట చేర్యాల రోడ్డు కొడవటూరు క్రాస్ రోడ్ వద్ద... కొడవటూర్ గ్రామంలో శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామి ఆలయ స్వాగత తోరణానికి ఆదివారం సిద్దిపేట జిల్లా వాస్తవ్యులు వల్లాద్రి చందన రమణారెడ్డి దాతల సహాయంతో... సిద్దిపేట రోడ్డు..గొడవటూర్ క్రాస్ వద్ద...ఆలయానికి వెళ్లే దారిలో... భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ఈవో చిందం వంశీ, ప్రధాన అర్చకులు ఓం నమశ్శివాయ, ఆలయ కమిటీ సభ్యులు కరుణాకర్ రెడ్డి, రాజయ్య, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, రాములు,మాజీ సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి, నాయకులు జంగిటి విద్యనాథ్, మాస పేట రవీందర్ రెడ్డి, జిల్లా సందీప్, గంగరబోయిన మహేందర్, అల్వాల ఎల్లయ్య, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హాఫీజ్ పేట్ డివిజన్‌లో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, విశిష్ట విద్యావేత్త మరియు ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా హుడా కాలనీలో హాఫీజ్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన%శీ%గా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ రాఘవేంద్రరావు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి, మాజీ కౌన్సిలర్ రమణయ్య, బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు, బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్, బీజేపీ నాయకులు రామ్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## ఆరుట్ల గ్రామ ఆర్ఎంపీ డాక్టర్లు

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**



విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని తెలంగాన పబ్లిక్ స్కూల్ ఆరుట్ల లో సోమవారం రోజు గ్రామ ఆర్ఎంపి డాక్టర్ ల ఆధ్వర్యంలో మలేరియా, డెంగ్యూ ,కలర,లాంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వాటి పైన అవగాహనాను పాఠశాల లో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ప్రతి రోజు ఉదయం లేవగానే గోరువెచ్చని నీరు త్రాగాలని, ఆహారం తినే ముందు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, చల్లని పదార్థాల తినవద్దని, జంక్ ఫుడ్ ను దూరంగా ఉండాలని కోరారు.ఇలా విద్యార్థులకు పలు సూచనలు చేసారు. అలానే పాఠశాల ఉపాధ్యాయులకు కూడా పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య అభివృద్ధి కమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్, యండి జానీపాషా, చిందం శ్రీశైయం లాలగారిజంగయ్య, ఆర్.ఎం.పి డాక్టర్ లు పోలేపల్లి దశరథ, ఎండీ అసిఫ్ ఖాన్, కుమార్, శ్రీశైలం పాఠశాల ఉపాధ్యాయులు పాపిరెడ్డి, మోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కల సాకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

సోమవారండీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ఆదేశాల మేరకు కొమురవెల్లిమండలం గురువన్నపేట గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు బ్రహ్మాండ్లపల్లి చంద్రంఆధ్వర్యంలో నాలుగు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రం మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల సాకరం దిశగా అడుగేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి, కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదలకు మేలు చేసే విధంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు బుడిగే ఐలేని, అశోక్, బిక్షపతి, మధు, మకిలీ నరేందర్, ఎదుల గణేష్, తుక్కోజీ సుధాకర్ మరియు గ్రామ



ఇందిరమ్మ కమిటీ సభ్యులు బచ్చల కొండల్, దండు రమేష్, మకిలీ చైతన్య, బచ్చల కవిత, మరియు గ్రామ నాయకులు, బుడిగే అనిల్, బచ్చల ఉపేందర్, సారగొండ సామెల్, బి కుమార్, కనకయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 50 వేల మందితో భారీ బహిరంగ సభ

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్



**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:**

ఈ నెల 14 న 50 వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం జిల్లా అధికారులతో సమీక్షా నిర్వహించారు. అనంతరం అధికారులతో కలిసి సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 07 2023లో సీఎం గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి నియోజకవర్గం కు వచ్చిన నిధులు పై పూర్తి స్థాయిలో సమీక్షా నిర్వహించమని అన్నారు. 15 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డుల జారీ ప్రక్రియ దళిత నియోజకవర్గం అయినా తుంగతుర్తి నియోజకవర్గం లో నిర్వహించాలని జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని అడిగిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా అందుకు సీఎం సానుకూలంగా స్పందించారు అన్నారు. ఈ ప్రతిష్టాత్మకమైన సభకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించడానికి సీఎం ఢిల్లీకి వెళ్లారని పూర్తి సమాచారం రావలసి ఉందని అన్నారు. నియోజకవర్గం లో దాదాపు 1400 వందల కోట్లతో అభివృద్ధి చేశామని అన్నారు. సభలో 1000 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు సీఎంను కోరడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, తిరుమలగిరి మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, నగారం మాజీ జెడ్పిటిసి కడియం పరమేశ్వర్, జిల్లా ఆర్డీవో వేణుమాధవ్, ఎమ్మార్వోలు హరి ప్రసాద్, ఏఈలు, ఏడీలు, అధికారులు, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా యువజన కందుకూరి అంబేద్కర్, పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, తుంగతుర్తి నియోజకవర్గ మీడియా, ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, మండల నాయకులు మూల అశోక్ రెడ్డి, ఎండి ఆఫీస్, బోండ్ల కృష్ణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.